**Digitized in 2006**
**by**
**Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.**
(http://www.thrinaina.com)

From the original owned by
**Sundarayya Vignana Kendram**
**and its partner Institutions**

as part of the
**British Library Endangered Archives Programme**
supported by the
**Lisbet Rausing Charitable Fund**

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

**Sundarayya Vignana Kendram,**
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

## COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

వెంకటరమణయ్య, వెలగపూడి

శ్రీసంతాన వేణుగోపాలశతకము

చెన్నపురి, 1929.

Record no. 34

Veṅkaṭaramaṇayya, Velagapūḍi

Śrīsantāna Vēṇugōpālaśatakamu

Cennapuri, 1929.

Record no. 34

**SUNDARAYYA VIGNANA KENDRAM**
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

## Bibliographic Record Target

వెంకటరమణయ్య, వెలగపూడి
శ్రీసంతాన వేణుగోపాలశతకము / వెలగపూడి వెంకటరమణామాత్యునిచే రచియింపఁబడినది. - చెన్నపురి : ఆనందముద్రణాలయము, 1929.
(1), ii, 64 p. ;19 cm.
Record no. 34

Veṅkaṭaramaṇayya, Velagapūḍi
Śrīsantāna Vēṇugōpālaśatakamu / Velagapūḍi Veṅkaṭaramaṇāmātyunicē raciyimpam̐baḍinadi. - Cennapuri : Ānandamudraṇālayamu, 1929.
(1), ii, 64 p. ;19 cm.
Record no. 34

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB Date filming began:

శ్రీరస్తు.

శ్రీవేణుగోపాల పరబ్రహ్మణే నమః.

# శ్రీ సంతాన వేణుగోపాలశతకము.

ఇది

వెలగపూడి – వెంకటరమణామాత్యునిచే

రచియింపఁబడి

1929

చెన్నపురి

ఆనందముద్రణాలయమున ముద్రితము.

---

*(All Rights reserved.)*

Approved by the M. T. B. C. (vide Fort St. George Gazette Page 518, Part I-B dated 13 Nov. 1928.)

Town High School
GUNTUR.
1 Pupil's Name. J. Janikirama Sastri
2 ~~Form or~~ Standard. IV
3 Nature of the Prize. First in III std.
Head-master
26-2-32
Arya Vysya Press, Guntur.

శ్రీరస్తు.

శ్రీవేణుగోపాల పరబ్రహ్మణే నమః.

# శ్రీ సంతాన వేణుగోపాలశతకము.

ఇది

గుంటూరుజిల్లా, ఒంగోలుతాలూకా, టంగుటూరు మదరా, ఆలకూరపాడు

కాపురస్థుఁడగు వెలగపూడి రామయ్య మంత్రిగారి పుత్రుండు

వెంకటరమణామాత్యునిచే

రచియింపఁబడి

సంస్కృతాంధ్ర పండిత జనాంగీకారంబునై

చెన్నపురి

ఆనందముద్రణాలయమున ముద్రితము.

1929

సర్వస్వామ్య సంకల్పితము.

Price 0-5-0.] [వెల ౫ అణాలు.

PRINTED AT
THE ANANDA PRESS,
MADRAS.—1929.

# పీఠిక.

ఈ సంతాన వేణుగోపాల శతకము శాస్త్రసమ్మతంబై, భక్తియుతము, రసవంతంబును, మాధుర్య భరితంబునై లక్షణ యుక్తముగ శోభిల్లుచు నున్నయది. శతకములన్నియును నీతిని బోధించునవియుగానైనను లేక స్తుత్యాత్మకముగానైన నలరారు.

ఈ తశకమందు భక్తి నీతులు రెండును ప్రతి పాద్యములు సులభమైన సంస్కృత సమాసపద భూయిష్ఠంబును అర్థ కాఠిన్య రహితంబుగను చదువుటకు వీనులకు శ్రావ్యముగ నున్నది. ఈ కవి కనగ్గళ వాగ్ధార కలదని వచించుటకు కొంచమైనను సందియము లేదు. మొదటి మూడు ఫారములకు (అనగా) I, II, III. ఫారములకు దీనిలోని పద్యములను పాఠ్య గ్రంథముగా పెట్టుకొనఁదగునని మదభిప్రాయము.

మదరాసు.
6—11—27.

వెల్లాల - వెంకట సుబ్బయ్యా,
ప్రధానోపాధ్యాయులు,
పచ్చయప్ప హైస్కూలు.

# ప్రకటన.

యీ ఆంధ్రదేశమున ననేకవిధములగు శతకములు గలవు. వానిలో కొన్ని భక్తివర్ధకములు మఱికొన్ని నీతిబోధకములు అందున కొన్ని దుర్బోధములు; మఱికొన్ని సుబోధములు; ఇటులుండ నాచే రచియింపఁబడిన ఈ వేణుగోపాలశతకము పండిత పామరజనులకు సుబోధముగను స్వేష్టప్రదముగను జెన్నారుచున్నది. మఱియు బాల్యమునందే భగవద్భక్తియు, భూతదయ మొదలగు నీతియు యీ రెంటిని బోధించుటకు యొప్పియున్నందున బాల్యముననే బాలురకు సన్మార్గప్రవృత్తి కలుగునని తలంచి యీ శతకమును మద్రాసు టెక్స్టుబుక్కు కమిటీవారికి పంపుకొంటిని. వారు ఈ శతకములోని రసవంతములగు పద్యములను చూచి సంతసించి టెక్స్టుబుక్కుగా నుపయోగించుకొనుటకు అప్రూడ చేసిరి. ఆ పద్యముల ననుసరించి పద్యములయొక్క ప్రతిపదార్థములు చక్కగా బోధపడునటుల లలితమగు టీకయు వ్రాసి ముద్రింపించితిని. ఇంత యేల? ఇవియెల్ల గోపాలుని కృపచే నమరినవిగాన మన తెనుగు జిల్లాలలోనుండు అన్నిస్కూళ్ళయందును ఉపాధ్యాయులు దీనిని చక్కగ చదివి సంతసించి అన్నితరగతుల

బాలురకును యీ నీతినలవడజేయువలయునని వేడెద; గాక !
ఈ శతకమును పఠించినవారినెల్ల సర్వేశ్వరుఁడు ధర్మార్థకామ
మోక్షములనెల్ల నొసంగి రక్షించును గాత !

ఆలకూరపాడు,
24-9-29.

ఇట్లు బుధజన విధేయుఁడు,
వెలగపూడి - వెంకటరమణయ్య.
ఆలకూరపాడు టంగుటూరుపోస్టు,
ఒంగోలుతాలూకా, గుంటూరు డిస్ట్రిక్టు.

---

శుభమస్తు.

సంతాన వేణుగోపాల పరబ్రహ్మణే నమః.

# శ్రీ వేణుగోపాలశతకము.

శ్రీ *యలమేలు మంగయనుచెల్వ
మనంబు ముదంబుఁ జేయు భ ।
ద్రాయితమూర్తి మంతుఁడు
నుదారగభీరగుణుండు వైదిక ।
ధ్యేయుఁడు వేంకటేశ్వరుఁడు
దివ్యవిభూతి నొసంగి వేమరుఁ ।
బాయకచూచు నెప్పుడు
కృపాభరితామృతవీక్షణంబులన్ ॥

తా. శ్రీమహాలక్ష్మియొక్క యంశమున శ్రీవేంకటాద్రి నాథుని పట్టపుదేవిగా నవతరించిన శ్రీయలర్ మేల్ మంగ యను దేవికి మనస్సునకు సంతోషాతిశయమును గలిగించునట్టి మంగళకరమైన రూపముగలవాఁడును మిక్కిలి భావగర్భిత

---

* అలర్ మేలుమంగ = కమలాగ్రమున వసించుదేవత (అనఁగా మహాలక్ష్మి అని అర్థము.)

మిగా నుండు గుణములు గలవాఁడును వేదముల నెఱింగిన వారిచే ధ్యానముచేయఁబడు వాఁడును నగు శ్రీవేంకటేశ్వర స్వామి దయారసపరిపూర్ణమైన చూపులచే దేవయోగ్యమైన సంపద మాకొసంగి యెప్పుడు నాదరించును గాక యనికవి దేవతాస్తుతిం జేయుచున్నాఁడు;

క॥ శ్రీరాధాముఖచంద్ర చ
కోరా జలదాభ దేహా గోగణపాలా।
కారుణ్యాసుధాబ్ధీ మముఁ
గూరిమితోఁ బ్రోవు వేణుగోపాలహరీ ॥ 1

టీక. శ్రీరాధా=సంపద్యుక్తమైన రాధయనుప్రియురాలి యొక్క, ముఖచంద్ర = ముఖమనుచంద్ర మండలము యొక్క కళలకు, చకోరా = చకోరపక్షులవలె నాశించుచున్నవాఁడా, జలదాభ = వర్షింపఁబోవుచున్న నీలమేఘమువలె నల్లనికాంతి గల, దేహా = శరీరచ్ఛాయఁగలవాఁడా, గోగణపాలా = ఆశ్రయించిన జీవకోటినిరక్షించువాఁడా, కారుణ్యా=లోకరక్షణకుపయోగించుదయకు, సుధాబ్ధీ = క్షీరసముద్రమువలె దండియైన వాఁడా, కూరిమితో = స్నేహభావముతో, ప్రోవుము = రక్షింపుము, వేణుగోపాల=జీవజంతువులకు మోహజనకముగా వెదురు గొట్టముతో గానము చేయుచున్న, హరీ=శ్రీవిష్ణుదేవుఁడా.

క॥ వారిజభవశంకరులు న
పారములగు నిగమనివహభాషణముల ము।
న్నారూఢిగ నరసిననినుఁ
గోరితిఁ బొడసూపుఁ వేణుగోపాలహరీ ॥ 2



టీ. వారిజభవశంకరులు = బ్రహ్మయు, రుద్రుఁడును, మున్ను=ఆదికాలమున, అపారములగు=కడలేని, నిగమ=నివహభాషణములన్ = వేదవాక్యములవలన, ఆరూఢిగన్=దృఢముగ, అరసిన = తెలిసికొనిన, నినున్=నిన్ను, కోరితిన్ = చూడనపేక్షించితిని, పొడసూపుము=దర్శనమిమ్ము.

క॥ ఆరయ నీ భక్తులకు నుఁ
గోరికె లొనరంగఁ జేయు గుణరత్న నిధీ।
మేరునగధీర హాసాం
కూరస్ఫుటవదన వేణుగోపాలహరీ ॥ 3

టీ. ఆరయన్=నిన్నుఁ దలఁపఁగా, నీ భక్తులకును=నీ సేవకులకు, కోరికెలు=ఒనరంగఁ జేయు=చక్కఁగా నిచ్చునట్టి, గుణరత్ననిధీ=సుగుణములను రత్నముల రాశివలె నొప్పువాఁడా, మేరునగధీర=మేరుపర్వతమువలెఁ జలింపని ధైర్యముగలవాఁడా, హాసాంకూర=మొలకనవ్వుచే, స్ఫుటవదన=ప్రకాశించు మోము గలవాఁడా.

క॥ శారదచంద్రానన వర
సారసపదయుగళ భక్తసంతత సుఖదా।
కౌరవకులతారణ మముఁ
గూరిమితోఁ బ్రోవు వేణుగోపాలహరీ. 4

టీ. శారదచంద్రానన = శరదృతువునందలి చంద్రుని వలె వెలుంగు ముఖముగలవాఁడా, వర=మేలైన, సారస=కమలములవలె నొప్పుచున్న, పదయుగళ = పాదముల జంటనుగల వాఁడా, భక్త=సేవించువారికి, సంతత సుఖదా=శాశ్వత సుఖ

ముల నిచ్చువాఁడా, కౌరవకుల=దుర్యోధనాదుల కుటుంబమును, తారణ=కడతేర్చినవాఁడా, కూరిమితోన్=ప్రేమతో, మమున్=మమ్ము ప్రోవుము=రక్షింపుము.

క॥ సౌందర్యజిత మనోజా
బృందారకవినుత వైరిభీషణ సుగుణా ।
నందిత వరమునియుత
ముచికుందార్చితపాద వేణుగోపాలహరీ. 5

టీ. సౌందర్య=చక్కఁదనముచే, జితమనోజా = మన్మథుని మించినవాఁడా, బృందారకవినుత=దేవతలచేతఁ బొగడంబడినవాఁడా, వైరిభీషణ=శత్రువులకు భయమును గలిగించువాఁడా, సుగుణా=మంచి గుణములుగలవాఁడా, నందిత=సంతోషపెట్టఁబడిన వరమునియుత=ఉత్తములైన మునులను గలవాఁడా, ముచికుందార్చిత=ముచికుందుఁడను రాజుచేఁ బూజింపఁబడినవాఁడా.

క॥ నారాయణ నిన్నే మది
నారూఢిగ నమ్మి జనము లపమృత్యుతిర ।
స్కారులరై పొలుతురుభువి
క్రూరదనుజహరణ వేణుగోపాలహరీ ॥ 6

టీ. నారాయణ=ఓసర్వేశ్వర ! నిన్నే=నిన్నే, మదిన్ = మనస్సున, ఆరూఢిగన్=దృఢముగ నమ్మి=నమ్ముకొని, జనములు = భక్తిగల జనులు, అపమృత్యు = అకాలమునం గలుఁగు చావులను, తిరస్కారులరై = లక్ష్యపెట్టనివారై,



పొలుతురు = ఒప్పుదురు, క్రూరదనుజ = లోకద్రోహులైన రాక్షసులను, హరణ=ధ్వంసము సేయువాఁడా.

క॥ దూరీకృత దురితౌఘ ని
వారిత దుష్టగ్రహా ఽజవందిత పదప ।
ద్మారవి శశి నేత్రయుగా
కోరితి నీ ప్రాపు వేణుగోపాలహరీ. 7

టీ. దూరీకృత=దూరముగాఁ దొలఁగించఁబడిన, దురితౌఘ=పాపముల సమూహముం గలవాఁడా, నివారిత=తొలఁగించఁబడిన, దుష్టగ్రహ=దుష్టములైన భూతములు గలవాఁడా, అజవందితపదపద్మా = బ్రహ్మచేఁ నుతింపఁబడిన పాదపద్మములుఁ గలవాఁడా, రవి=సూర్యుఁడు, శశి=చంద్రుఁడు, నేత్రయుగా= రెండు నేత్రములుఁగా గలవాఁడా, నీప్రాపు=నీయొక్క రక్షణను, కోరితిన్=ఆశించితిని.

క॥ హరిదాసులు నిన్నెప్పుడు
మరువక తమ మనములందు మఱిమఱిగనుచున్ ।
బరమ సుఖంబులఁ గాంతురుఁ
గురురత్నాభరణ వేణుగోపాల హరీ ॥ 8

టీ. హరిదాసులు = విష్ణుభక్తులు, నిన్నున్ = నిన్ను, ఎపుడున్ = సర్వకాలమునను మరువక = మనోదృష్టిని యేమఱక, తమ మనములందున్=తమ మనస్సులలోఁ, గనుచున్= చూచుచు, పరమసుఖంబుల = మేలగు సౌఖ్యములను, కాంతురు = పొందుచుండెదరు, గురు = గొప్పదగు, రత్న=కౌస్తుభమను మణిని, ఆభరణ=భూషణముగాఁ గల వాఁడా.

క॥ పరిపరివిధముల నిన్నే
పరికించుచు నుంద్రుఁ బ్రౌఢ భావముచేతన్ ।
గోరమాలిన జనములు నిన్
గురి నిలుపఁగలేరు వేణుగోపాలహరీ ॥ 9

టీ. నిన్నున్=నిన్ను పరిపరివిధములన్, పెక్కు రీతులచే, ప్రౌఢభావముచేతన్=నేర్పుగలబుద్ధితో, పరికించుచున్ = విమర్శనముచేయుచు, ఉంద్రున్ = ఉండెదరు, కోరమాలిన=ఉపయోగమునకురాని జనములు, నిన్నున్=నిన్ను, గురిన్=తమతమ దృష్టులయందు, నిలుపఁగలేరు = నిలుపనేరరు.

క॥ నీ కరుణాదృష్టుల మముఁ
బ్రాకటముగఁ బ్రోవు మెపుడుఁ బ్రమదంబలరన్ ।
రాకాశశి సమవదనా
కోకిలకలనాద వేణు గోపాలహరీ ॥ 10

టీ. కోకిలకలనాద=కోకిలమను పక్షియొక్క ధ్వనివలె నవ్యక్త మధురమగు నాదముఁ గలుఁగునటుల వేణువునుఁ బూరించువాఁడా, రాకాశశిసమ=పున్నమనాటి చంద్రునితో సమమగు కాంతిసఁగల, వదనా=ముఖముం గలవాఁడా, ప్రమదంబు = సంతోషము, అలరన్=వృద్ధియగునట్లు, నీ=నీయొక్క కరుణాదృష్టులన్=దయతోఁ గూడిన చూపులచే, మమున్=మమ్ము, ఎపుడున్ = సర్వకాలము, ప్రాకటముగన్ = స్పష్టముగా, ప్రోవుము రక్షింపుము.

క॥ స్వ శ్రీచందనపరిమళ
మిశ్రిత నవరత్నహారమేదురవక్షా ।



విశ్రుతజయవిజయార్చిత
గోశ్రితపరిపాల వేణుగోపాలహరీ ॥ 11

టీ. స్వ=తనయొక్క, శ్రీచందనపరిమళ=వక్షస్థలమందున్న శ్రీచందనముయొక్కవాసనతో, మిశ్రిత = కూడిన, నవరత్నహార = తొమ్మిదివిధముల రత్నహారములచే, మేదుర=దృఢమైన, వక్షా=రొమ్మునుగలవాఁడా, విశ్రుత = ప్రఖ్యాతిపురుషులైన, జయవిజయార్చిత = జయవిజయులను దార్వపాలకులచేఁ బూజింపఁ బడినవాఁడా, గోశ్రితపరిపాల = గోసమూహమును నేలువాఁడా.

క॥ గోపీకుచకుంకుమరుచి
రూపితవక్షఃకవాట రుచిరాహ్లాదా ।
తాపసజనమందారా
గోపాలనదక్ష వేణుగోపాలహరీ ॥ 12

టీ. గోపీకుచకుంకుమ=గోపికలయొక్క స్తనములయందలి కుంకుమపువ్వుయొక్క, రుచి=కాంతిచే, రూపిత= నిర్ణయింపఁదగిన, వక్షఃకవాట = విశాలమగు ఱొమ్ముఁగలవాఁడా, రుచిరాహ్లాదా=ప్రకాశించుచున్న యానందముఁగలవాఁడా, తాపసజన=తపస్సుచేయుచున్న జనులకు, మందారా = కల్పవృక్షములెం గోర్కులనిచ్చు వాఁడా, గోపాలనదక్ష=గోవుల నేలుటయందు సమర్థుఁడా.

క॥ నందకుమారా సన్ముని
బృందార్చితపాదయుగ గభీరగుణాఢ్యా ।

మందస్మితవదనాబ్జా
కుందప్రభరదన వేణుగోపాలహరీ ॥ 13

టీ. నందకుమారా = నందుని కుమారుడుగా నవతరించినవాఁడా, సన్మునిబృందార్చిత = యోగ్యులైన మునిజనులచేఁ బూజింపఁబడిన, పాదయుగ = రెండుపాదములను గలవాఁడా, మందస్మితవదనాబ్జా = చిఱునవ్వుతోఁ గూడిన ముఖముంగలవాఁడా, కుందప్రభ = మొల్లమొగ్గలవలెఁ బ్రకాశించెడు, రదన=దంతములుగలవాఁడా.

క॥ మంధరధర సుందర సుర
వందితచరణాబ్జ రిపువిభంజక వర శ్రీ ।
చందనచర్చిత మూర్తీ
కుందప్రభహసిత వేణుగోపాలహరీ ॥ 14

టీ. మంధరధరసుందర=మంధరపర్వతమును మోసినయందకాఁడా, సురవందిత=దేవతలచే మ్రొక్కఁబడిన, చరణాబ్జ = కమలసదృశమైన పాదములుఁగలవాఁడా,రిపువిభంజక=కామాదిశత్రువులంగెలిచినవాఁడా, వర=యోగ్యమైన, చందన=శ్రీగంధముచే, చర్చితమూర్తీ = పూయంబడిన దేహముంగలవాఁడా, కుందప్రభహసిత = మొల్లపువ్వులయొక్క కాంతివంటినగవు గలవాఁడా.

క॥ గోపీజనమన్మథ సం
తాపపరీభావి ప్రముదితస్ఫుటవదనా ।
కోపానలహృతరాక్షస
గోపా! చిద్రూప వేణుగోపాలహరీ ॥ 15



టీ. గోపీజనమన్మథ = గోపికాస్త్రీలమనస్సులను బీడించువాఁడా, సంతాప = దుఃఖమును, పరీభావి = అలక్ష్యముసేయునంతటి, ప్రముదిత=సంతోషపెట్టఁబడిన, స్ఫుటవదన= తేటయగు మోముగలవాఁడా, కోపానల = కోపమను నగ్నిచే, హృతరాక్షస=హరింపబడిన రాక్షసులనుగలవాఁడా,గోప=గోపవేషమునుధరించినవాఁడా, చిద్రూప=జ్ఞానమేస్వరూపముగాగలవాఁడా.

క॥ గోపీజనసంభావిత
తాపసజననివహపోష ధర్మవిచారా ।
భూపార్థివసంరక్షణ
గోపాదృతగాన వేణుగోపాలహరీ ॥ 16

టీ. గోపీజనసంభావిత=గోపికాస్త్రీలచే గౌరవింపఁబడినవాఁడా, తాపసజననివహపోష = తపస్వుల సమూహమును బోషించువాఁడా, ధర్మవిచారా = పుణ్యవర్తనముగలవాఁడా, భూపార్థివసంరక్షణ = భూమిని దానినేలు రాజులను రక్షించువాఁడా, గోపాదృతగాన = గోపకులచే గౌరవింపఁబడిన వేణుగానము గలవాఁడా.

క॥ నీలాంబుద రుచిరాంగా
లాలిత నవరత్నహార లావణ్యనిధీ ।
పాలిత లోకత్రితయా
గోలసితానంద వేణుగోపాలహరీ ॥ 17

టీ. నీలాంబుద=నీలమేఘములవలె, రుచిరాంగా=ప్రకాశించుచున్న శరీరముంగలవాఁడా, లాలిత=పూజ్యమైన, నవరత్నహార=తొమ్మిది విధములుగల రత్నములనుగల హారమందలి,

లావణ్య = ప్రకాశమునకు, నిధీ=రాశియైనవాఁడా, పాలిత = ఏలంబడిన, లోకత్రియా = మూఁడులోకములుగలవాఁడా, గో= పశువులయెడ, లసిత = ఒప్పుచున్న, ఆనంద = సంతోషాతిశయముంగలవాఁడా.

క॥ మణిభూషణ మణికుండల
మణిగణవరరచిత మకుటమస్తక చూడా।
మణిలలిత కనకవసనా।
గుణమణి విస్తార వేణుగోపాలహరీ॥ 18

టీ. మణిభూషణ=కౌస్తుభమణినె అలంకారముగాఁగలవాఁడా, మణికుండల = వజ్రముల కర్ణకుండలములు గాఁగలవాఁడా, మణిగణ=రత్నసమూహములచేత, వర=శ్రేష్ఠముగ, రచిత=చేయంబడిన, మకుటమస్తక=కిరీటమును శిరమునం గలవాఁడా, చూడామణి=శిరమునందలిరత్నముచే, లలిత=సొంపైనవాఁడా, కనకవసనా=జరీవస్త్రమును ధరించినవాఁడా, గుణమణి విస్తార=సుగుణములనే రత్నములచేత నధికుఁడా.

క॥ వనమాలీ తులసీదళ
వనమాలాం భూషితాంగ వాసవనుత స।
న్మునినుత ఫలభాక్కుల మముఁ
గొనకొని రక్షించు వేణుగోపాలహరీ॥ 19

టీ. వనమాలీ=ఉదకమునం బుట్టిన కమలముల మాలికగాఁగలవాఁడా, తులసీదళవనమాలా భూషితాంగ=తులసీదళములచేతను వనమునందలి పుష్పములు మొదలగువానిచేఁ గట్టంబడిన మాలికలచే నలంకరింపఁబడ్డిన వక్షముంగలవాఁడా, వాసవనుత=ఇంద్రునిచేఁ బొగడంబడినవాఁడా, సన్మునినుత= యోగ్యులగు మునులచేఁ బొగడంబడినవాఁడా, ఫలభాక్కులకా=శుభాశుభకర్మ ఫలముల ననుభవించు, మమ్ము=మమ్ము, కొనకొని=పూని, రక్షించుము=కావుము.

క॥ యమునాతీరవిహారా
సుమనోహర సుందరాంగ సుగుణాభరణా।
కమనీయకాంచనాంబర
కొమరొప్పఁగఁ బ్రోవు వేణుగోపాలహరీ॥ 20

టీ. యమునాతీర=యమునానదిగట్టులయందు, విహారా=క్రీడించువాఁడా, సుమనోహరసుందరాంగ = మనస్సుల నాకర్షించునట్టి యందమగుమేను గలవాఁడా, సుగుణాభరణా=ఉత్తమగుణములె భూషణముగఁ గలవాఁడా, కమనీయ = అపేక్షింపఁదగిన, కాంచనాంబర = బంగారుపట్టు పచ్చడముంగలవాఁడా, కొమరొప్పగకా = ప్రాయసముద్యుతముగ, ప్రోవుము=కాపాడుము.

క॥ అభ్రంకషవిద్యుత్సమ
విభ్రాజితకనకవసన విమలశరీరా।
శుభ్రీకృతకౌస్తుభ ది
గ్భ్రభ్రమణవికాస వేణుగోపాలహరీ॥ 21

టీ. అభ్రకంప=మేఘములలో మెలఁగెడు, విద్యుత్సమ=మెఱుపులతోసాటిగా, విభ్రాజిత = ప్రకాశించిన, కనకవసనా=బంగారుపట్టు పచ్చడము ధరించినవాఁడా, విమలశరీరా = నిర్మలమైన దేహముగలవాఁడా, శుభ్రీకృత=నిర్దోషముగా నవరింపఁ

బడిన, కౌస్తుభ=కౌస్తుభమణిచే, దిగ్భ్రమణవికాస=దిక్కులను భూమినిభ్రమింపఁ జేయునట్టి మనోహరమైన కాంతిని గలవాఁడా.

క॥ యమునాతీరవనాంతో
త్తమతరు ఫలపుష్పగంధ తత్పరసుమహో ।
ద్యమసుఖసంచారా మముఁ
గోమరొప్పఁగఁ బ్రోవు వేణుగోపాలహరీ ॥ 22

టీ. యమునాతీరవనాంత=యమునానదీగట్లయందుండు వనములలోని, ఉత్తమతరు=శ్రేష్ఠములైన చెట్లయందలి, ఫలపుష్పగంధతత్పర=పండ్లయందును పుష్పములయందును వాసనయందును ఆసక్తమైన, సుమహోద్యమ = మిక్కిలి శ్రద్ధతోఁ గూడిన, సుఖసంచారా=విలాసవిహారము గలవాఁడా, కోమరు=అందము, ఒప్పగఁ=ప్రకాశించునట్లు, ప్రోవుము=రక్షించుము.

క॥ గోవర్ధనగిరిధర భూ
గోవర్ధన భూరివైరిఘోరతమోఘ్నా ।
దేవాదిదేవ హరనుత
గోవత్సానంద వేణుగోపాలహరీ ॥ 23

టీ. గోవర్ధనగిరిధర=గోవర్ధనమను పర్వతమును ధరించినవాఁడా, భూగోవర్ధన = భూమిని గోవులను వృద్ధిచేయువాఁడా, భూరివైరి=గొప్పశత్రువులను, ఘోరతమోఘ్న = భయంకరమగు చీకటిని హరించువాఁడా, దేవాదిదేవ = దేవతలకెల్ల మొదటివాఁడా, హరనుత=శివునిచేగొని యాడఁబడినవాఁడా,



గోవత్సానంద = ఆవులకు దూడలకు సంతోషము కలిగించువాఁడా.

క॥ హీరకిరీటమహోజ్వల
భూరిశుభాకార భక్తపోషణశీలా ।
సూరిజనాధారా పృథు
ఘోరాసురశిక్ష వేణుగోపాలహరీ ॥ 24

టీ. హీరకిరీట = వజ్రములు పొదుగంబడిన కిరీటముచే, మహోజ్వల = విస్తారముగా ప్రకాశించువాఁడా, భూరిశుభాకార = మిక్కిలి మంగళకరమైన రూపముగలవాఁడా, భక్త = ఆశ్రితులను, పోషణశీలా = పోషించు సద్వృత్తిగలవాఁడా, సూరిజన=వివేకులగు వారిని, ఆధార = కృతార్థత చేయువాఁడా, పృథు=స్థూలరూపులై, ఘోర=భయంకరులైన, అసుర=రాక్షసులను, శిక్ష=దండించువాఁడా.

క॥ కస్తూరీతిలకానన
నిస్తులనవరత్నఘటిత నిర్మలహారా ।
భ్యస్తాంచితవక్షస్థల
గోస్తనవిభ్రాజ వేణుగోపాలహరీ ॥ 25

టీ. కస్తూరీతిలకానన=కస్తూరిబొట్టుచే ప్రకాశించుచున్న ముఖముగలవాఁడా, నిస్తుల=సాటిలేని, నవరత్నఘటిత=తొమ్మిదివిధములుఁగల రత్నములుం జెక్కంబడిన, నిర్మలహారా=స్వచ్ఛముగాఁ బ్రకాశించునట్టిహారము చేనొప్పుచున్న. అభ్యస్తాంచితవక్షస్థల = అలంకారయుక్తముగా నుంచబడిన ఱొమ్మునుగల

వాఁడా, గోస్తనవిభ్రాజ = నలువదిసరములుగల హారముచే ప్రకాశించువాఁడా.

క॥ శతకోటి మదనసుందర
అతసీ కుసుమాభ దేహా అంబుజనేత్రా ।
వితతార్తి హరచరిత్రా
కుతలధరోద్ధార వేణుగోపాలహరీ॥ 26

టీ. శతకోటి మదనసుందర=నూరుకోటుల మన్మథులకుం గల చక్కఁదనము కలవాఁడా, అతసీకుసుమాభ = నల్లవిసె పువ్వుయొక్క వర్ణముఁగల, దేహా = శరీరముఁగలవాఁడా, అంబుజనేత్రా = కమల దళంబులం బోలుకన్నులు గలవాఁడా, వితత=మెండైన, ఆర్తిహర = పీడనునివర్తిచేయు, చరిత్రా = వర్తనగలవాఁడా, కుతలధర=పర్వతమును, ఉద్ధార = చేతితో నెత్తినవాఁడా.

క॥ గురుభక్త నివహపోషా
సరసాదర దృష్టిభరిత జగతీత్రితయా ।
సురసేవ్య పాదపద్మా ।
గురుగుణ మణిహార వేణుగోపాలహరీ ॥ 27

టీ. గురుభక్తనివహ = గొప్పదగు భక్తజనసమూహమును, పోషా=పోషించువాఁడా, సరస=రసయుక్తమగు, ఆదర దృష్టి=ప్రేమతోఁ గూడిన చూపులచే, భరిత=పోషింపఁబడిన, జగతీత్రితయా=మూఁడులోకములం గలవాఁడా, సురసేవ్య=దేవతలచే నాశ్రయింపఁబడిన, పాదపద్మా = పాదకమలములంగల



వాఁడా, గురుగుణ=విశేష సుగుణములంగల, మణిహార=రత్నముల హారమును ధరించినవాఁడా.

క॥ వ్యత్యస్తరచిత పాదా
నిత్యానంద ప్రభూత నిగమ ధురీణా ।
సత్యాప్రాణేశ సుదృ
క్స్తుత్యాయదునాధ వేణుగోపాలహరీ ॥ 28

టీ. వ్యత్యస్తరచితపాదా=ముందు వెనుకలుగా నిలుపఁబడిన పాదములు గలవాఁడా, నిత్యానంద=ఎడతెగని యానందమనుభవించువాఁడా, ప్రభూత = ప్రఖ్యాతములగు, నిగమధురీణా=వేదములయందు వచింపఁబడువాఁడా,సత్యాప్రాణేశ=సత్యభామయను నిల్లాలికిం ప్రియుఁడా, సుదృక్ = అందములగు చూపులుగల గోపికలచే, స్తుత్యా పొగడంబడినవాఁడా, యదునాధ = యాదవులకు ప్రభుఁడా.

క॥ శూరాసురసంహారా
క్షీరాంబుధిశయన భక్తచిత్త నివాసా ।
భూరిశుభ ఫలవిధాతా
కోరితి నీసేవ వేణుగోపాలహరీ ॥ 29

టీ. శూరాసురసంహారా = సమర్థులగు రక్కసులసంహారించినవాఁడా, క్షీరాంబుధి = పాలసముద్రమును, శయన = పాన్పుగాఁగలవాఁడా,భక్తచిత్త=ఆశ్రయించినవారిమనస్సులను, నివాసా = వాసస్థానముగాఁ గలవాఁడా, భూరిశుభఫల=విశేషములగు శుభప్రయోజనములను, విధాతా = కల్పించువాఁడా, నీసేవఁ=నీ భక్తుఁడనై యుండుటను కోరితిఁ=అపేక్షించితిని.

క॥ గోపాల బాల మది నీ
ప్రాపే కోరెదను రహిని పద్మభవాదుల్ ।
రూపించి యెఱుఁగఁజాలని
గోపా మృదుగాన వేణుగోపాలహారీ ॥ 30

టీ. గోపాలబాల=గోవులను మేపు బాలుని వేషమున నున్నవాఁడా, ఏన్=నేను, మదిన్=మనస్సున నీప్రాపేన్ = నీ రక్షణమును, కోరెదన్=అపేక్షించెదను, పద్మభవాదుల్ = బ్రహ్మ మొదలగువారు, రూపించి=నిశ్చయించి, ఎఱుఁగఁజాలని= తెలిసికొననేఱని, గోపా=గోవులను బాలించు బాలుఁడా, మృదుగాన=సుఖముగ గానము చేయువాఁడా.

క॥ గోపాల బాల కృష్ణా
పాపవనీదహన భక్తపాలన శీలా ।
శ్రీపాదపద్మ సంశ్రిత
గోపీ జనసుఖద వేణుగోపాలహారీ ॥ 31

టీ. గోపాల=జీవుల నేలువాఁడా, బాలకృష్ణా = బాలరూపమును ధరించిన భగవంతుఁడా, పాపవనీదహన=పాపములను నడవులసమూహామును గాల్చువాఁడా, భక్తపాలనశీలా= ఆశ్రితులనురక్షించుటయే స్వభావమైనవాఁడా, శ్రీపాదపద్మసంశ్రిత=సంపద్యుక్తములైన నీ పాదముల నాశ్రయించిన, గోపీజన = గోపికాస్త్రీ జనమునకు, సుఖద = సౌఖ్యము నొసంగువాఁడా.

క॥ గోపస్త్రీ జనలోలా
తాపసజన సుఖద శ్రుతివిధాన పవిత్రా ।



పాపస్త్రీ జనశిక్షక
గోపా బలసహిత వేణుగోపాలహారీ ॥ 32

టీ. గోపస్త్రీ జనలోలా = గోపికాస్త్రీలయందు ప్రేమఁగలవాఁడా, తాపసజనసుఖద=కష్టపడి తపస్సు చేయువారలకు సౌఖ్య మొసంగువాఁడా, శ్రుతివిధాన=వైదిక ధర్మము నడపువాఁడా, పవిత్ర=పరిశుద్ధుఁడా, పాపస్త్రీజన = పాపస్వభావముం గల పూతనమొదలగు రాక్షసస్త్రీలను, శిక్షక = దండించువాఁడా, గోపా = గోవులను పోషించువాఁడా, బలసహిత=బలరామునితోఁ గూడినవాఁడా.

క॥ రక్షిత నిజజననివహా
వీక్షణ మోహాదివైరి విధ్వంస కృపా ।
వీక్షణ భృతగీర్వాణా
కుక్షిగతాజాండ వేణుగోపాలహారీ ॥ 33

టీ. రక్షిత నిజజననివహా = నిన్నాశ్రయించు జనులను రక్షించు స్వభావముగలవాఁడా, వీక్షణ = దర్శనమాత్రమున, మోహాదివైరి = మోహము మొదలగు అరిషడ్వర్గమును, విధ్వంస=నాశనము సేయువాఁడా, కృపావీక్షణ=దయతోఁగూడిన చూపులచే, భృత=భరింపఁబడిన, గీర్వాణా = దేవతలను గలవాఁడా, కుక్షిగత=గర్భమునం దుంచికొనిన, అజాండ=బ్రహ్మాండములు గలవాఁడా.

క॥ అరవింద దళవిలోచన
కురువిందనిభోష్ఠ కుసుమ కోమలచరణా ।

పరిహసితదర గ్రీవా
గురు కులమందార వేణుగోపాలహరీ ॥ 34

టీ. అరవిందదళవిలోచన=తామరపూరేకులవలె నొప్పు కన్నులు గలవాఁడా, కురువిందనిభ = కెంపులతో దుల్యమైన కాంతిగల, ఓష్ఠ=పెదవులు గలవాఁడా, కుసుమకోమల=పుష్పములవలె మెత్తనైన, చరణా = పాదములు గలవాఁడా, పరిహసితదర = శంఖమునలక్ష్యముచేయునంతటి యందముగల, గ్రీవా=కంఠముఁ గలవాఁడా, గురుకుల = ఆచార్యుఁడగు సాందీపుని కుటుంబమునకు, మందార = కల్పవృక్షమువలె గోరిక నిచ్చినవాఁడా.

క॥ వందారు దివిజనిచయా
మందస్మిత వదనకమల మంజుల వేషా ।
కందర్పకోటి సుందర
కుందసుమ యశస్క వేణుగోపాలహరీ ॥ 35

టీ. వందారు=మ్రొక్కుచున్న, దివిజనిచయా = దేవసమూహములు గలవాఁడా, మందస్మితవదనకమల = చిఱునవ్వుచే వెలుఁగుచున్న కమలమువలె నొప్పుముఖముఁగలవాఁడా, మంజులవేషా = ఇంపైన యలంకారముఁగలవాఁడా, కందర్పకోటి=పెక్కండ్రు మన్మథులకుఁగల యంతటి, సుందర=అందముఁగలవాఁడా, కుందసుమ = మొల్లపువ్వుల సమూహమువలె స్వచ్ఛమైన యశస్క=కీర్తిగలవాఁడా.

క॥ అతసీ కుసుమాభాంగా
వితరణగుణభావ సామవేదవినోదా ।
శ్రుతిఫలరూప సమన్విత
కుతలావన భవ్య వేణుగోపాలహరీ ॥ 36



టీ. అతసీ కుసుమాభాంగా = నల్లయవిశపువ్వు వలె నుండు శరీరకాంతినిఁగలవాఁడా, వితరణగుణభావ=ఔదార్యగుణములతోఁ గూడిన తలంపుగలవాఁడా, సామవేద వినోదా=సామవేదమును వినుటయందాసక్తిగలవాఁడా, శృతిఫలరూప సమన్విత=వేదములయందు యజ్ఞాదికర్మలకు ఫలమని వచింపఁబడిన రూపముగలవాఁడా, కుతలావనభవ్య=భూమిని రక్షించు విషయమున ముఖ్యుఁడుగాఁ దలంపఁబడువాఁడా.

క॥ బృందావనలోలా
ముచి కుందార్చిత పాదకమల గురుగుణనిలయా ।
వందారు జననుతాంఘ్రీ
కుందసితోల్లసిత వేణుగోపాలహరీ ॥ 37

టీ. బృందావనలోలా = బృందావనమను పుణ్యభూమియందు విహరించుటకు ప్రేమగలవాఁడా, ముచికుందార్చిత = ముచికుందుఁడను భక్తునిచేఁ బూజింపఁబడిన, పాదకమల = కమలములఁ బోలిన పాదములుఁ గలవాఁడా, గురుగుణనిలయా=మహాగుణముల కాధారమైనట్టివాఁడా, వందారుజన=మ్రొక్కుచున్న భక్తులచే, నుతాంఘ్రి = పొగడఁబడిన పాదములుగలవాఁడా, కుంద=మొల్లపువ్వులవలె, సితోల్లసిత = శుభ్రముగా ప్రకాశించుచున్న, వేణు=పిల్లనగ్రోవినిగలవాఁడా.

క॥ మున్ను కుచేలమహీసుర
సన్నుత భావంబు దెలిసి సంపదలిడవే ।

పన్నుగ మము దయచేకొన
కున్నన్ దిక్కెవరు వేణుగోపాలహరీ ॥ 38

టీ. మున్ను=పూర్వము, కుచేలమహీసుర=కుచేలుఁడను బ్రాహ్మణునియొక్క, సన్నుతభావంబుఁ దెలసి=భక్తితోఁగూడిన మనోభిప్రాయమును తెలిసికొని, సంపదలిడవే = సమస్త ఐశ్వర్యము నొసఁగితివికదా, పన్నుగ=జయప్రదముగ, మము=మమ్ములను, దయ=కృపతో, చేకొనకున్నన్ = రక్షించకున్న, దిక్కెవరు=మఱొకరు పాలించువారెవరున్నారు.

క॥ మరకతమణిమయహారా
పరమానందైకరూప భావజజనకా ।
పరిపంథిజననిహంతా
గురుకరుణాపాంగ వేణుగోపాలహరీ ॥ 39

టీ. మరకత మణిమయహారా=పచ్చని రత్నముల హారముం గలవాఁడా, పరమానందైకరూప=ఉత్తమమునైన ఆనందమునే రూపముగాగలవాఁడా, భావజజనకా=మన్మథునింగన్నవాఁడా, పరిపంథిజన=శత్రుసమూహమును, నిహంతా=హింసించినవాఁడా, గురుకరుణా=మిక్కిలి దయతోఁగూడిన, అపాంగ = కడగంటిచూపులు గలవాఁడా.

క॥ హారంబుగ మెఱుఁగులమణి
హారంబుల నీనుచుండ హారినీలతను ।
స్ఫారాయిత కౌస్తుభ వ
క్షోరాజితవిభవ వేణుగోపాలహరీ ॥ 40



టీ. హారంబుల మెఱుఁగులు=ముత్యాల హారముల కాంతులు, మణిహారంబులనీనుచుండన్=రత్నహారములను ప్రతిఫలించుచుండఁగా, హారినీలతను=ఇంద్రనీలవర్ణముఁ గలదేహమున, స్ఫారాయిత = ఉన్నతమై విశాలమైన, కౌస్తుభవక్ష = కౌస్తుభమను మణినిగలిఁగిన వక్షస్థలముచే, రాజితవిభవ= ప్రకాశించుచున్న వైభవముఁగలవాఁడా.

క॥ పొడసూపియుఁ బొడసూపక
పొడసూపఁగ దలచి గోపిపుంజంబులకున్ ।
బొడసూపినట్టిదేవా
గొడవలబడనీకు వేణుగోపాలహరీ ॥ 41

టీ. పొడసూపియుఁ బొడసూపక = స్పష్టముగాఁ గనంబడకయుండి, గోపిపుంజంబులకున్=గోపికాజన సమూహమునకు, పొడసూపినట్టిదేవా=దర్శనమిచ్చినప్రభుఁడా, గొడవలన్ సంసారబంధంబులయందు, పడనీకు=చిక్కనీయక రక్షింపుము.

క॥ మురళీముఖరితవదనా
వరనీలపయోధరాంగ వాసవనుత స ।
త్కరుణాపాలిత కుంజర
గురుగుణ వాక్పూర వేణుగోపాలహరీ ॥ 42

టీ. మురళీ ముఖరితవదనా = వేణువునుబూరించుచున్న నోరునుగలవాఁడా, వర=శ్రేష్ఠమైన, నీలపయోధరాంగ = నీలమేఘసదృశమయిన దేహచ్ఛాయనుఁ గలవాఁడా, వాసవనుత= ఇంద్రునిచేఁ బొగడంబడినవాఁడా, సత్కరుణా = విశేషమగు దయచే, పాలితకుంజర=రక్షింపఁబడిన గజేంద్రునిం గలవాఁడా,

గురుగుణ = ఘనమయిన గుణములుగల్ల, వాక్పూర... వాక్ = పలుకులచే, పూర=నిండింపఁబడినవాఁడా.

క॥ నీ తేజోరూపంబుల
నే తెఱఁగున బొగడవలయు నిత్తఱిఁ జెపుమా ॥
ఆతీఱుఁగ నే బొగడెద
గోతతిపరిపాల వేణుగోపాలహరీ ॥ 43

టీ. నీతేజోరూపంబులన్ = నీయొక్క స్వయంప్రకాశమైన రూపములను, ఏన్=నేను, ఏతెఱఁగున బొగడవలయు=ఏవిధముగాఁ గొనియాడవలయునో, ఇత్తఱిన్ = ఈసమయమందు, చెపుమా=వచించుమా, ఆతీఱుగన్=ఆవిధముగ, పొగడెదన్ = స్తోత్రరూపముగా బలుకుచుండెదను, గోతతిపరిపాలా = గోవుల సమూహమును రక్షించువాఁడా.

క॥ అలకభ్రాజితవదనా
విలసిత దరహాసమృదుల వీక్షణముల ని ।
మ్ముల సొంపుగుల్కు నీకెన్
గొలకులఁ బొడసూపు వేణుగోపాలహరీ ॥ 44

టీ. అలకభ్రాజితవదనా=ముంగురులచేఁ బ్రకాశించబడుచున్న ముఖముగలవాఁడా, విలసిత=వెలుంగుచున్న, దరహాస=చిఱునగవుచే, మృదుల వీక్షణములన్ = మృదువులైన చూపులచే, ఇమ్ములసొంపుగుల్కు = ఇష్టమయిన అందములచే నొప్పుచున్న, నీకెంగొలుకులన్ = నీయొక్క శుభలక్షణ సమృద్ధియుతమైన నేత్రాంతములను, పొడసూపు=కనుబరచుము.



క॥ గోకులబృందావనమున
కోకిల శుకశారికాళికుల కలరవముల్ ।
సోకఁజెవి నీవుఁ బాడవె
కోకోయని మురళి వేణుగోపాలహరీ ॥ 45

టీ. గోకుల బృందావనమునన్ = గోకులమను బృందావనము అనుపుణ్యక్షేత్రమున, కోకిల = కోవెలలు, శుక = చిలుకలు, శారిక = గోరువంకలు, అళికుల = తుమ్మెదలగుంపులయొక్క కల = అవ్యక్తమధురములైన, రవముల్=ధ్వనులు, చెవిసోకన్, కర్ణముల వినినమాత్రమున, మురళి = పిల్లనగ్రోవితో, కోకోయని = కోకోయను పునరుక్తగానప్రవీణతాలాపధ్వనిసహితముగా, నీవుఁబాడవె = నీవుగానము చేయుచుంటివిగదా.

క॥ కన్నులకానందంబుగఁ
జెన్నలరెడు నిన్ను భక్తిఁజిత్తంబున నే ।
విన్ననువున బూనికనుం
గొన్నతెఱంగెఱుఁగు వేణుగోపాలహరీ ॥ 46

టీ. కన్నులకున్ = నేత్రములకు, ఆనందంబుగన్ = సంతోషముగునట్లు, చెన్నలరెడునిన్నున్=అందముచే నొప్పెడు నిన్ను, చిత్తంబునన్ = మనస్సునందు, భక్తిన్=భక్తితోడ, విన్ననువునన్ = మంచినేర్పుచే, పూని = శ్రద్ధనువహించి, కనుగొన్నతెఱఁగున్ = చూచినతీఱును, ఎఱుఁగు = తెలిసికొనువాఁడా.

క॥ అందంబగునీరూపము
డెందంబునదలతు నఘముడింద ధరిత్రిన్ ।
పొందగు నింపొందగ
ముచికుందార్చిత ప్రోవు వేణుగోపాలహరీ ॥ 47

టీ. అందంబగునీరూపము = సుందరమగు నీస్వరూపమును, అఘముడిందన్ = పాపముక్షీణించుటకును, ధరిత్రిన్= భూమిపై, పొందగు = అనుకూలమైన, ఇంపు = ఇష్టము, ఒందఁగన్ = చెందునట్లును, ముచికుందార్చిత - ముచికుందుఁడను భక్తునిచే బూజింపఁబడినవాఁడా, డెందమునన్ = మనస్సున, తలఁతున్ = నినుతలచెదను, ప్రోవుము = రక్షించుము.

క॥ రాజీవసదృశనయనా
రాజద్రాజాధిరాజ రాట్కులతిలకా ।
భూజన నిర్జరభూజా
కూజితసమముఖర వేణుగోపాలహరీ ॥ 48

టీ. రాజీవసదృశ = తామరరేకులవలె నొప్పుచున్న, నయనా = కన్నులుఁగలవాఁడా, రాజత్ = ప్రకాశించుచున్న, రాజాధిరాజ = రాజులకురాజైనవాఁడా, రాట్కులతిలకా = రాజవంశమున నుత్తముఁడా, భూజన = లోకములోనివారికి, నిర్జరభూజా = కల్పవృక్షమువలె కోర్కెలనిచ్చువాఁడా, కూజితసమముఖర = పంచమస్వరమువలెనెమ్రోగునట్టి వేణువును గలవాఁడా.

క॥ జాతప్రభావకారణ
చేతోనిగమప్రమాణ చింతితఫలదా ।



వీతభయశోకవిహారణ
గోతతిపరిపాల వేణుగోపాలహరీ ॥ 49

టీ. జాత ప్రభావ కారణ ... జాత = ప్రపంచోత్పత్తియొక్క, ప్రభావ = మహిమకు, కారణ = హేతుభూతమయిన, చేతః = చిత్తముగలవాఁడా, నిగమప్రమాణ = నిగమ, వేదములవలన, ప్రమాణ = నిరూపించుట కర్హుడైనవాఁడా, చింతితఫలదా=తలచువారికి కోరినఫలముల నొసంగువాఁడా, వీతభయశోకవిహారణ ... వీత=పోగొట్టఁబడిన, భయ = మృత్యుభయమును, శోక = దుఃఖమును గలవాఁడవై విహరించువాఁడా, గోతతిపరిపాల ... గోతతి=గోసమూహములను, పరిపాలా = రక్షించువాఁడా.

క॥ గానామృతసారాఘనఁ
మానీవరమనోబ్జచోర మాధవ శౌరీ ।
దీనావన దిక్పాలక
కోణేశముఖేడ్య వేణుగోపాలహరీ ॥ 50

టీ. గానామృతసారా=సంగీతరసమనెడి అమృతసారము గలవాఁడా, ఘన=గొప్పవారలగు, మానీవర = మునిశ్రేష్ఠుల యొక్క, మనోబ్జచోర = మనఃకమలముల నాకర్షించువాఁడా, మాధవ = లక్ష్మీకిప్రియుఁడా, శౌరీ=శూరుని వంశమునం బుట్టినవాఁడా, దీనావన = అనాధులను రక్షించువాఁడా, దిక్పాలక=దిక్కులనేలెడు వారిచేతను, కోణేశ = నైఋృతి మొదలగు కోణేశ్వరులైన వారిచేతను, ఈడ్య=కొనియాడ బడువాఁడా.

క॥ రిపుకులవనదహనాబల
రిపుసన్నుత విజయజయవిరించి ముఖేడ్యా ।
తపనీయభూషణోజ్జ్వల
కుపథాధిపహరణ వేణుగోపాలహరీ ॥ 51

టీ. రిపుకులవనదహనా = శత్రుసమూహమను నడవికి నగ్నిహోత్రుఁడా, బలరిపుసన్నుత = ఇంద్రునిచేనుతింపఁబడిన వాఁడా, విజయజయ = జయవిజయయులను వైకుంఠద్వార పాలకుల చేతను, ఈడ్య = పొగడఁబడినవాఁడా, తపనీయ భూషణ = బంగారునగలచే, ఉజ్జ్వల = ప్రకాశించువాఁడా, కుపథాధిప = దుర్మార్గులగు రాజులను, హరణ = ధ్వంసముచేసిన వాఁడా.

క॥ కిసలయమృదుచరణాబ్జా
లసితాననవిజిత విమలలావణ్యశశీ ।
అసదృశగుణవారాశీ
కుసుమాయుధజనక వేణుగోపాలహరీ ॥ 52

టీ. కిసలయమృదుచరణాబ్జా=చిగుళ్లవలె మెత్తనయిన పాదకమలములుఁ గలవాఁడా, లసితానన = ప్రకాశించెడు మోముచే, విజితలావణ్యశశీ = జయింపఁబడిన సుందరమైన చంద్రుఁడుగలవాఁడా, అసదృశగుణవారాశీ = సాటిలేని సుగుణములచే సముద్రమువలె విశాలమైనవాఁడా, కుసుమాయుధ జనక = మన్మథునింగనినవాఁడా.

క॥ పరిపంధిగణధ్వంసి
సురసేవితచరణకమల సుగుణాభరణా ।



మురమధునరకనిహంతా
గురురక్షక దక్ష వేణుగోపాలహరీ ॥ 53

టీ॥ పరిపంధిగణధ్వంసీ = లోకములకు శత్రువులుగా నుండు రాక్షససమూహమును నాశనముసేయువాఁడా, సుర సేవిత చరణకమల = దేవతలచేఁ గొలువంబడిన పాదకమలము లంగలవాఁడా, సుగుణాభరణా = మంచిగుణములనే భూషణ ములుగాఁగలవాఁడా, మురమధునరకనిహంతా = మురమధు నరకాసురులం గూల్చినవాఁడా, గురు = గురువులను, రక్షక దక్ష = రక్షించుటయందు సమర్థుఁడయినవాఁడా.

క॥ పరిపూర్ణబోధరస వర
కరుణాపాంగావలోక కాంక్షితఫలదా ।
నిరవధికకృపాబ్ధీ మము
గురుకృపతోఁ బ్రోవు వేణుగోపాలహరీ ॥ 54

టీ. పరిపూర్ణబోధరస = పరిపూర్ణమైన జ్ఞానామృత ముచేఁ బ్రకాశించువాఁడా, వరకరుణా పాంగావలోక = అధికమైన దయతోఁగూడిన క్రేగంటిచూపులతో భక్తులనుఁజూచు వాఁడా, కాంక్షితఫలదా = జనులచేఁగోరంబడిన ఫలముల నిచ్చువాఁడా, నిరవధిక = మేరలేని, కృపాబ్ధీ = దయాసము ద్రుఁడవైనవాఁడా.

క॥ సురుచిరతరదరహాసా
మురళీగానప్రమోద ముక్తివితరణా ।
పురహరవందితచరణా
గురుకృప మముఁ జూడు వేణుగోపాలహరీ. 55

టీ. సురుచిరతర = మిక్కిలి ప్రకాశించుచున్న, దరహాసా = చిఱునవ్వునుగలవాఁడా, మురళీగాన ప్రమోద=వేణుగానమును జేయుటయందు సంతసముఁగలవాఁడా, ముక్తివితరణా = మోక్షమిచ్చుటయందు వితరణ గుణముఁగలవాఁడా, పురహరవందితచరణా = రుద్రునిచే సేవింపఁబడిన పాదకమలములుం గలవాఁడా, గురుకృపఁ = మిక్కిలిదయచే, మముఁ జూడు = మమ్ములను వీక్షించుము.

క॥ ఫుల్లాంభోరుహలోచన
వల్లవజనసుఖద మౌనివందితచరణా ।
మల్లచాణూరహంతా
కొల్లఁగ సిరులొసఁగు వేణుగోపాలహరీ ॥ 56

టీ. ఫుల్లాంభోరుహలోచన = వికసింపఁబడిన కమలమువలెనున్న కన్నులుఁగలవాఁడా, వల్లవజనసుఖద = గోపికలందరికి సుఖమిచ్చినవాఁడా, మౌనివందితచరణా = ఋషులవలన కొనియాడఁబడిన పాదకమలములు గలవాఁడా, మల్లచాణూరహంతా = మల్లుని, చాణూరుడను భటులను యుద్ధరంగమునందు జంపినవాడా, సిరులు = సంపదలు, కొల్లగఁ = ఫరిపూర్తిగా, ఒసఁగుము = దయసేయుము.

క॥ త్రయవేద స్వస్వరూపా
నయవినయ సమగ్రశుభగుణా శ్రితభక్త ।
ప్రియలోకనాథ వరదా
కుయోగిజన విముఖ వేణుగోపాలహరీ ॥ 57



టీ. త్రయవేద స్వస్వరూపా ... త్రయ = మూడయిన, వేద=వేదములే, స్వస్వరూపా=నీకు స్వరూపముగాఁ గలవాఁడా, నయ = న్యాయమును, వినయ = అడకువయును, సమగ్రశుభగుణా ... సమగ్ర = సంపూర్ణమయిన, శుభ = మంగళకరమైన, గుణా=సుగుణములుఁ గలవాఁడా, శ్రిత = పూజ్యులైన, భక్త= భక్తులైనవారికి, ప్రియ=ఇష్టుఁడైనవాఁడా, లోకనాథ ... లోక= ప్రపంచమునకు, నాథా = ప్రభువైనవాఁడా, వరదా = భక్తుల అభీష్టముల ననుసరించి కోర్కెల నిచ్చువాఁడా, కుయోగిజన విముఖ = కుత్సితముగ యోగులవలెనుండు వారలకు, విముఖ = లోఁబడని వదనముఁగలవాఁడా.

క॥ చాణూరముష్టికాసుర
ప్రాణహరణ వృష్ణిపావన చరితా ।
బాణాసుర వధనిపుణా
ఘోణగ్రీవాఖ్య వేణుగోపాలహరీ ॥ 58

టీ. చాణూరముష్టికాసుర ప్రాణహరణ=చాణూరముష్టికులను రాక్షసుల ప్రాణంబులహరించినవాఁడా, వృష్ణివంశపావన చరితా = యదువంశమును బవిత్రముసేయు వర్తనగలవాఁడా, బాణాసురవధనిపుణా=బాణాసురుని జయించుటయందు నేర్పరియైనవాఁడా, ఘోణగ్రీవాఖ్య = హయగ్రీవుఁడను పేర అవతారమును ధరించినవాఁడా.

క॥ సురసిద్ధసాధ్యయక్షులు
నరకిన్నరవరులు గోప నారీమణులున్ ।

అరయంగ నిన్ను మదిలో
గురిఁజెదఱక జూత్రు వేణుగోపాలహరీ ॥ 59

టీ. సురసిద్ధసాధ్యయక్షులు ... సుర = దేవతలు, సిద్ధ = సిద్ధులు, సాధ్య = సాధ్యులు, యక్ష = యక్షులు, నరకిన్నర వరులు ... నర = నరులు, కిన్నర = కిన్నరశ్రేష్ఠులు, గోపనారీ మణులున్ = గోపికాస్త్రీలును, నిన్నున్ = నిన్ను, అరయంగన్ = విచారించఁగా, మదిలో = మనంబులయందు, గురిచెదఱక = గుర్తు చెడిపోకుండా, చూత్రు = కనుగొందురు.

క॥ వరరత్నాభరణాంచిత
నిరుపమ సంసారదుఃఖనీరధి తరణా।
పరమాత్మ ప్రోవఁగదవే
గురుగుణసముదాయ వేణుగోపాలహరీ ॥ 60

టీ. వర = శ్రేష్ఠమైన, రత్నాభరణాంచిత = రత్నములు పొదుగంబడిన భూషణములచే నొప్పుచున్నవాఁడా, నిరుపమ = సాటిలేని, సంసార = పుట్టుటఁ గిట్టుటయనెడి, దుఃఖనీరధి = దుఃఖమను సముద్రమునుండి, తరణా = దాటించువాఁడా, పరమాత్మ = జీవాత్మలకు రక్షకుఁడవైనవాఁడా, గురుగుణసముదాయ = గొప్పగుణముల సమూహముగలవాఁడా, ప్రోవగదవె = కాపాడరాదా.

క॥ రుచిజాలఁబులకెల్లను
రుచికడు నెసగించు నీదురుచిర కథల స।
ద్వచనామృతమున గోపీ
కుచకోరక భృంగ వేణుగోపాలహరీ ॥ 61



టీ. రుచిరజాలంబులకెల్లను = రుచిగలపదార్థసమూహములకెల్ల, నీదురుచిరకథల = అందమగునీదుకథలయొక్క, సద్వచనామృతమునన్ = శ్రేష్ఠములైన వాక్సుధామృతముచేత, రుచిన్ = ఇష్టమును = కడు నెసగించున్ = మిక్కిలి వృద్ధిచేయును, గోపీ = గోపికా స్త్రీలయొక్క, ఉరు = పెద్దవైన, కుచకోరక = స్తనములను తామరమొగ్గలకు, భృంగ = తుమ్మెదవలె నొప్పువాఁడా.

క॥ లుబ్ధగుణంబుల నెఱపక
లబ్ధంబగుదాన దృప్తులంజేయు మమున్ ।
అబ్ధిగభీరానగ సం
క్షుబ్ధసరిన్నాథ వేణుగోపాలహరీ ॥ 62

టీ. మమున్ = మమ్మును, లుబ్ధగుణంబులు = ఆశపోతుగుణములు, నెఱపక = కలిగింపక, లబ్ధంబగుదానన్ = దొరకినమాత్రముతో, తృప్తులంజేయు = సంతుష్టిగలుఁగునటుల జేయుము ఆబ్ధిగభీరా = సముద్రమువలె గంభీరమైన భావముంగలవాఁడా, నగసంక్షుబ్ధ = పర్వతముచేఁ జిలుకంబడినందున క్షోభించిన, సరిన్నాథ = నదులకు భర్తయగు సముద్రముం గలవాఁడా.

క॥ బింబాధర రాకాశశి
బింబానన భవ్యదివ్యబిసహారుహానయనా।
కంబుశుభకంధరా ది
క్చుంబితసత్కీర్తి వేణుగోపాలహరీ ॥ 63

టీ. బింబాధర = దొండపండువలె నొప్పుపెదవులుగలవాఁడా, రాకాశశిబింబానన = పున్నమనాటి చంద్రబింబమువలెనుండు ముఖముఁగలవాఁడా, భవ్య = యోగ్యమైన, దివ్య

బిసరుహా=దేవలోకపు కమలములవలెనుండు, నయనా=కన్నులు గలవాఁడా, కంబు=శంఖమువలె, శుభకంధరా = అందముగల కంఠముగలవాఁడా, దిక్చుంబిత = దిక్కులయందు వ్యాపించిన, సత్కీర్తి=మంచియశస్సు గలవాఁడా.

క॥ సజలజలదాభ దేహా
విజయార్చితపాదకమల విశ్వాంతస్థా ।
నిజజనమానసనిలయా
కుజనహరణనిరత వేణుగోపాలహరీ ॥ 64

టీ॥ సజల=జలముతోఁ గూడియున్న, జలదాభ = మేఘముతోఁదుల్యమైన, దేహా=శరీరము గలవాఁడా, విజయ=అర్జునునిచే, అర్చిత = పూజింపఁబడిన, పాదకమల = కమలములవలెనున్నమెత్తని పాదములుఁగలవాఁడా, విశ్వ = ప్రపంచమును, అంతస్థ = గర్భమునం గలవాఁడా, నిజజన = నీభక్తులయొక్క, మానస = మనస్సులను, నిలయా = నివాసముగాఁ గలవాఁడా, కుజన = దుష్టులను, హరణ = హింసించుటయందు, నిరత=శ్రద్ధ గలవాఁడా.

క॥ విశ్వంభర విశ్వేశ్వర
విశ్వాత్మక విశ్వకరణ విశ్వాభరణా ।
విశ్వరిపుహరణ దేవా
కుశ్వపచనిరాస వేణుగోపాలహరీ ॥ 65

టీ. విశ్వంభర = సమస్తమును కాపాడుచున్నవాఁడా, విశ్వేశ్వర = సమస్తమునకు ప్రభువైనవాఁడా, విశ్వాత్మక = సమస్తముయందున్నవాఁడా, విశ్వకరణ=సమస్తమునుసృజించు



వాఁడా, విశ్వాభరణ=ప్రపంచమే భూషణముగాఁ గలవాఁడా, విశ్వరిపు=సమస్తశత్రువులను, హరణ=నాశనముఁ జేయువాఁడా, కుశ్వపచ=దుష్టులగు నీచులను, నిరాస=హరించువాఁడా.

క॥ పరమపురుషార్థరూపా
కరుణారసభరితహృదయ కమనీయగుణా ।
కరలోకపావనాఖిల
గురుభక్తామోఘ వేణుగోపాలహరీ ॥ 66

టీ. పరమపురుషార్థరూపా = మోక్షమునే రూపముగా గలవాఁడా, కరుణారస = దయారసముచే, భరితహృదయ = నిండినమనస్సు గలవాఁడా, కమనీయగుణా = మనోహరమయిన సుగుణములకు, ఆకర=స్థానభూతమైనవాఁడా, లోకపావనా ... లోక=లోకములను, పావనా=పరిశుద్ధముజేయువాఁడా, అఖిల = సమస్తమైన, గురుభక్తామోఘ = గురువులకును ఆశ్రితులకును ప్రయోజకుఁడైనవాఁడా.

క॥ శరదిందువదన వర భా
స్వరపింఛఛవివినీలవర్ణితభాసా ।
హరినీలమణి వికాసా
గురుభక్తజనాప్త వేణుగోపాలహరీ ॥ 67

టీ. శరదిందువదన=శరత్కాల చంద్రునివలె శుద్ధమైన ముఖముఁ గలవాఁడా, వరభాస్వర = మిక్కిలి ప్రకాశించెడు, పింఛఛవి = నెమలిపింఛముయొక్క కాంతిచే, వినీలవర్ణిత భాసా = మిక్కిలి నీలవర్ణముగాచేయఁబడిన దేహకాంతిగల వాఁడా, హరినీలమణివికాసా = ఇంద్ర నీలమణులవలెనుండు

కాంతిగలవాఁడా, గురుభక్తజనాప్త = యోగ్యులగు భక్తులకు సహాయుఁడైనవాఁడా.

క॥ వసుదేవదేవకీసుత
వసురుద్రాదిత్యదివిజవందితచరణా।
అసమానకీర్తిశోభిత
కుసుమాయుధజనక వేణుగోపాలహరీ॥ 68

టీ. వసుదేవదేవకీసుత = దేవకీవసుదేవులకు జనించినవాఁడా, వసురుద్రాదిత్యదివిజ=వసువులు రుద్రులు ఆదిత్యులను దేవతలచే, వందితచరణా = నుతింపఁబడిన పాదపద్మములుఁగలవాఁడా, అసమాన = సాటిలేని, కీర్తిశోభిత=కీర్తిచే ప్రకాశించినవాఁడా, కుసుమాయుధజనక = మన్మథునికి తండ్రియైనవాఁడా.

క॥ తృషకుఁ లోఁగక బహుముఖ
విషయంబుల జొరక నీ వివేకయుతుండౌ।
ధిషణుఁడు భక్తుఁడు శ్రుతివా
గ్జ్ఞుఁడై ధర వెలయు వేణుగోపాలహరీ॥ 69

టీ. తృషకుఁలోఁగక = ఆశకులోఁబడక, బహుముఖ= అనేకవిధములైన, విషయంబులకుఁ = ఇంద్రియ వ్యాపారములకు, చొరక = ప్రవేశింపక, నీవివేకయుతుండౌధిషణుఁడు = నినుంగూర్చిన జ్ఞానమునుంబొందిన బుద్ధిమంతుండు, భక్తుఁడు = నీసేవకుండు, శ్రుతివాగ్జ్ఞుఁడై = వేదవాక్కుల భావమెఱింగినవాఁడై, ధరకుఁ = భూమియందు, వెలయు = ప్రకాశించును.



క॥ నవరత్నఘటితమకుటా
నవజలదాభాంగ యదుగణ ప్రాగ్రసరా।
అవనతజనమందారా
కువలయదళనీల వేణుగోపాలహరీ॥ 70

టీ. నవతర్న ఘటితమకుటా, నవరత్నములచేత కూర్చబడిన కిరీటముంగలవాఁడా, నవజలదాభాంగ = క్రొత్తమేఘములవలె నీలవర్ణముంగల దేహముంగలవాఁడా, యదుగణ = యాదవసమూహమునకు, ప్రాగ్రసరా = ముందునడచువాఁడా, అవనతజన = మొక్కెడు వారలకు, మందార = కల్పవృక్షమువలెఁ గోర్కెలనిచ్చువాఁడా, కువలయదళ = నల్లకలువ రేకులవలె, నీల = నీలవర్ణముంగలవాఁడా.

క॥ దీనావన రక్షింపుము
నానావిధ సౌఖ్యఫలధనవ్యూహము ల।
న్యూనంబుగ దయసేయుము
గోనుతిబరికించి వేణుగోపాలహరీ॥ 71

టీ. దీనావన = పేదపడినవారల రక్షించువాఁడా, రక్షింపుము=కావుము, నానావిధ=పెక్కువిధములైన, సౌఖ్యఫలధనవ్యూహములు=సుఖములు ధనరాసులు, అన్యూనంబుగఁ=కొదువలేక, గోనుతిఁ = పశువులప్రార్థనను, పరికించి = గమనించి, దయసేయుము=ఒసగుము.

క॥ జలదపటలాంగ రత్నో
జ్జ్వలధామనిధాన భూతజాలాంతస్థా।
కలధౌతపీతవసనా
కులవర్ధన ప్రోవు వేణుగోపాలహరీ॥ 72

టీ. జలదపటలాంగ = మేఘసమూహామువలె నొప్పు దేహచ్ఛాయంగలవాఁడా, రత్నోజ్జ్వలధామనిధాన=రత్నముల వలె వెలుంగుచున్న కాంతులకు స్థానమైనవాఁడా, భూత జాలాంతస్థా=సర్వభూతములకు లోపలనున్నవాఁడా, కలధౌత పీతవసనా=బంగారుపట్టుపచ్చడమును ధరించినవాఁడా, కులవర్ధన= కులమును వృద్ధిచేసినవాఁడా, ప్రోవుము=రక్షింపుము.

క॥ శ్రీకళ్యాణగుణాకర
ప్రాకటలక్ష్మీకళత్ర భవభయహరణా।
పాకారివినుత ప్రోవుము
గోకులమందార వేణుగోపాలహరీ॥ 73

టీ. శ్రీకళ్యాణగుణాకర = మంగళకరమైన గుణములకు నివాసమైనవాఁడా, ప్రాకట = ప్రశస్తమయిన, లక్ష్మీకళత్ర= లక్ష్మీనిభార్యగా గలవాఁడా, భవభయహరణా = సంసారబంధమును దొలఁగించువాఁడా, పాకారివినుత = ఇంద్రునిచే బొగుడంబడినవాఁడా, గోకులమందార = గోవులకులమును పోషించువాఁడా, ప్రోవుము = రక్షించుము.

క॥ అలకలు ముఖచంద్రునిసొం
పలరఁగ ప్రేలాడ ముద్దులయ్యాయను ప్రే।
తలదృష్టులకిం పొదవగ
గులుకుచు నటియించు వేణుగోపాలహరీ. 74

టీ. ముఖచంద్రునిసొంపు = చంద్రునితో సమానమైన ముఖముయొక్క యందము, అలరన్ = ప్రకాశించునట్లు, అలకలు = ముంగురులు, ప్రేలాడన్=తొంగుచుండగా, ముద్దుల



య్యాయనుప్రేతల=గోపికలయొక్క, దృష్టులకున్ = చూపులకు, ఇంపొదవగన్ = ఇష్టసుఖంబు లిచ్చుచుండగాన్ = కులుకుచు = అందములనుప్రసరింపఁజేయుచు, నటియించు = నాట్యమును చేయుచున్నవాఁడా.

క॥ బలరామయుతుఁడవై యదు
కులమందుజనించి దైత్యకులజులనెల్లన్।
పోలి వ్రూకరూపుమాపిన
కులపావనమూర్తి వేణుగోపాలహరీ॥ 75

టీ. బలరామయుతుఁడవై = బలరామునితోఁ గూడినవాఁడవై, యదుకులమందున్ = యాదవవంశమందు, జనియించి = పుట్టి, దైత్యకులజలనెల్లన్ = రాక్షసకులమునఁ బుట్టినవారినెల్ల, పోలివ్రూక = ఒకరినైనవిడవక, రూపుమాపిన = ధ్వంసముచేసిన, కులపావనమూర్తివి =వంశమును పరిశుద్ధము చేయుటకై జన్మించిన యాకృతిఁ గలవాఁడవు.

క॥ కమలాధీశ్వర నీపద
కమలము నామదిని నిల్పి కరుణదలిర్పన్।
సుమనోహర దృష్టి మెఱయన్
కొమరొప్పఁగఁ బ్రోవు వేణుగోపాలహరీ॥ 76

టీ. కమలాధీశ్వర = లక్ష్మీకినిప్రభుఁడవైనవాఁడా, నీపదకమలమున్ = కమలమువలె నొప్పునీపాదములను, నామదినినిల్పి = నాదుహృదయమునందునిల్చునటులచేసి, కరుణదలిర్పన్=నీదయప్రకాశించునట్లు, సుమనోహర దృష్టి మెఱయన్= ఇంపగుచూపుతో, కొమరొప్పఁగన్=అందముగా, ప్రోవుము= రక్షించుము.

క॥ లులువర్ణంబుల సుకవులు
సలలిత పద్యాదియందు సలుపుటరుదు యే ।
బలికితి నీదగుభక్తిని
కులుకుచు మముఁ బ్రోవువేణుగోపాలహరీ ॥ 77

టీ. సుకవులు = భగవద్భక్తిఁగలిగి శాస్త్రము నతిక్రమించక లక్షణయుక్తముగఁ గవిత్వముచెప్పెడు పండితులు, సులలిత = మిక్కిలి సుందరమగు, = పద్యాదియందు = పద్యములయొక్క మొదట, లులువర్ణంబులు = లులూయను వర్ణములను, సలుపుటరుదు = ప్రయోగించుట అసాధారణము, నీదగుభక్తిన్ = నీసంబంధమైన భక్తియుతుఁడనై, ఏ = నేను, కులుకుచు = సంతోషముతో, పలికితిన్ = వచించితిని, మముఁ బ్రోవు = మమ్ములనురక్షించు.

క॥ గురుసుత రత్నము మరలన్
గురుతరముగ దెచ్చియిచ్చి గురుదక్షిణగా ।
గురుభక్తిని బూజించిన
గురుకులవిస్తార వేణుగోపాలహరీ ॥ 78

టీ. గురుతసురత్నముల్ = గురునిపుత్రుని, మరలన్ = తిరుగా, గురుతరముగన్ = గొప్పగా, గురుదక్షిణగాన్ = తనగురువైనసాందీపునికి బహుమానముగా, తెచ్చియిచ్చి = తీసుకొనివచ్చియిచ్చి, గురు = అధికమైన, భక్తిన్ = భక్తితో, పూజించిన = భజించిన, గురుకుల = గురువులకుటుంబమును, విస్తార = వృద్ధిచేశినవాడా,

క॥ దురితలతికాలవిత్రా
చిరప్రారబ్ధార్తి హారణ చిత్ర చరిత్రా ।



అరినిర్మూలఖనిత్రా
గురుకృప మమ్మేలు వేణుగోపాలహరీ ॥ 79

టీ. దురితలతికా = పాపమనుతీగను, లవిత్రా = కోడవలివలె, ఖండించువాడా, చిర = దీర్ఘకాలమను భవింపదగినట్టి, ప్రారబ్ధ = ఆరంభింపబడినకర్మలచేగలిగిన, ఆర్తి = పీడను, హారణా = నివర్తింపచేయువాఁడా, చిత్రచరిత్రా = విచిత్రమైననడతగలవాఁడా, అరినిర్మూల = కామము మొదలగు శత్రువుల నాఱింటినిధ్వంసము సేయుటకు, ఖనిత్రా = * గుద్దలివలె నొప్పువాఁడా.

క॥ రుతి సుఖముమీర మురళీ
తతగానరసప్రమోద దరహాసముఖ ।
ద్యుతి నే నెంతును మదినిన్
గొతుకక నేవేళ వేణుగోపాలహరీ ॥ 80

టీ. రుతిసుఖముమీర ... రుతి = ఝుంకారముయొక్క, సుఖము = సౌఖ్యము, మీర = అతిశయించునటుల, మురళీతతగానరసప్రమోదదరహాస ముఖద్యుతిన్ ... మురళి = వేణువుయొక్క, తత = విస్తారమైన, గాన = గానముయొక్క, రస = మనోహరమై సుఖానుగుణ్యమై స్వారస్య సంబంధమైన, ప్రమోద = సంతోషాతిశయమునొప్పియున్న, దరహాస = చిరునవ్వుగలిగిన, ముఖద్యుతిన్ ... ముఖ = ముఖముయొక్క, ద్యుతిన్ = ప్రకాశమును, కొతుకక = సందేహింపక అనఁగా మనోభీష్టముగ = ఏవేళ = ఎప్పుఁడు, నిన్ = నిన్ను, మదినిన్ = మనస్సునందు, ఎంతున్ = తలంతును.

* వేళ్ళతో పెల్లగించు ఆయుధము (అనఁగా దుంపతెంచునది)

క॥ వక్షస్స్థలస్థలక్ష్మీ స
మక్షంబుననుండి చూడ మమ్మేలు దయన్ ।
పక్షీంద్రవాహనా వర
కుక్షిగతాజాండ వేణుగోపాలహరీ ॥ 81

టీ॥ వక్షస్థలస్థ=యురమున నిత్యవాసమున్న, లక్ష్మీ = శ్రీదేవి, సమక్షంబుననుండి = ఎదుటనుండి, చూడన్=చూచుచుండఁగా, పక్షీంద్ర = గరుత్మంతుని, వాహనా = వాహనముగాఁ గలవాఁడా, వర = యోగ్యమైన, కుక్షిగత = గర్భముననుంచికొన్న, అజాండ = బ్రహ్మాండములను గలవాఁడా, దయన్ = కృపచేత, మమ్మేలుము = మముకావుము.

క॥ నిరుపమగుణ రత్నాకర
పరిపూర్ణానంద వేదభాగనిరూఢా ।
పరిపాలితనిజదాసా
గురుమతి మముఁ బ్రోవు వేణుగోపాలహరీ ॥ 82

టీ. నిరుపమ = సాటిలేని, గుణ=సుగుణములకు, రత్నాకర = సముద్రునివలె నాధారమయినవాఁడా, పరిపూర్ణ=కొదువలేని, ఆనంద = సుఖమెరూపముగా గలవాఁడా, వేదభాగ = వేదములయందున, నిరూఢ = నిశ్చయింపఁబఁడినవాఁడా, పరిపాలిత = రక్షింపఁబడిన, నిజదాసా=భక్తులను గలవాఁడా, గురుమతిన్ = గొప్పసంకల్పముతో, మముఁబ్రోవు=మమ్ముల రక్షించుము.

క॥ వందారు సురేంద్రార్చిత
మందస్మితవదనకమల మంజులవేషా ।



సుందర తరపదపంకజ
కుందేందువికాస వేణుగోపాలహరీ ॥ 83

టీ. వందారుసురేంద్రార్చిత = మొక్కుచున్న దేవేంద్రునిచే, బూజింపఁబడినవాఁడా, మందస్మితవదనకమల=చిఱునవ్వుతోఁ గూడిన ముఖముగలవాఁడా, మంజులవేషా=అందమైనయలంకారముగలవాఁడా, సుందరతరపదపంకజ ... సుందరతర = మిక్కిలిఅందమైన, పదపంకజ = పాదకమలములుగలవాఁడా, కుందేందువికాస = మొల్లపువ్వులవలె, చంద్రునివలె కాంతినిగలవాఁడా.

క॥ దినకరశశినేత్రయుగా
మునిజనమందార కామమోహితగోపీ ।
తనుసుఖవిస్తారా మము
గొనకొని రక్షించు వేణుగోపాలహరీ ॥ 84

టీ. దినకర శశినేత్రయుగా = సూర్యచంద్రులను రెండు కన్నులుగాఁ గలవాఁడా, మునిజనమందార = మునిసమూహమునకుం గల్పవృక్షమువలె నుండువాఁడా, కామ = ఆశచే, మోహిత = భ్రమపెట్టంబడిన, గోపి = గోపికాస్త్రీలకు, తనుసుఖవిస్తారా = శరీరసుఖమును మెండుగా నిచ్చువాఁడా, గొనకొని = పూని, మమున్=మమ్ములను, రక్షించుము = కాపాడుము.

క॥ జితరిపుమండలముఖ్యా
జితమోహామోఘరూప చింతితఫలదా ।
వితతసుఖామృతవితరణ
కుతలావనమూర్తి వేణుగోపాలహరీ ॥

టీ. జితరిపుమండలముఖ్యా... జిత=జయింపబడిన, రిపుమండలముఖ్యా = శత్రుసమూహములకు ముఖ్యమైనవాఁడా, జితమోహా ... జిత = జయింపఁబడిన, మోహా = అరిషడ్వర్గములుగలవాఁడా, అమోఘరూపా ... అమోఘ = వ్యర్థము గాని, రూపా = రూపముగలవాఁడా, చింతితఫలదా ... చింతిత= తలంపఁబడిన, ఫలదా = ప్రయోజనములనిచ్చువాఁడా, వితత = విస్తారమైన, సుఖామృత = మోక్షసుఖమును, వితరణ = యిచ్చునట్టివాఁడా, కుతలావనమూర్తి = లోకమును రక్షించుటకైన రూపముఁ ధరించినవాఁడా.

క॥ చణవైరి వీరదమనా
ఫణిపతిశయనా మణిప్రభాసితసదనా।
అణిమాదివిభవమహితా
గుణరత్నాంభోధి వేణుగోపాలహరీ॥

టీ. చణ = సమర్థులైన, వైరివీర = శూరులగు శత్రువులను, దమనా = నాశముచేయువాఁడా, ఫణిపతిశయనా = శేషునిపై శయనించినవాఁడా, మణిప్రభాసిత సదనా = రత్నములకాంతిచే వెలింగెడు గృహమునుగలవాఁడా, అణిమాది విభవ = అణిమాద్యష్టైశ్వర్యములచేత, మహిత = అధికుఁడవైనవాఁడా, గుణరత్నాంభోధి = సుగుణములను రత్నములకు సముద్రమువలె నొప్పినవాఁడా.

క॥ రాకానన రాజార్చిత
రాజద్రవికోటితేజ రాక్షసదమనా।
పూజితపదపంకజ స
త్కూజిత పికనినద వేణుగోపాలహరీ॥



టీ. రాకానన = చంద్రునివలెనుండు మోము గలవాఁడా, రాజార్చిత = రాజులచేఁ బూజింపఁ బడినవాఁడా, రాజత్ = ప్రకాశించుచున్న, రవికోటి = కోటిసూర్యులకును గల, తేజా = కాంతిఁగలవాఁడా, రాక్షసదమనా = రాక్షసులను నాశముజేయువాఁడా, పూజితపదపంకజ = పూజింపఁబడిన పాదకమలములు గలవాఁడా, సత్ = శ్రేష్ఠమై, కూజత్ = అవ్యక్తమధురముగా ధ్వనించుచున్న, పిక = కోవెలలయొక్క, నినద = గానసదృశమైన ధ్వనిగలిగినవాఁడా.

క॥ అపరిమితానందసుఖా
సుపవిత్రసుఖంబులొసఁగు శుభచారిత్రా।
కపటమనుష్యశరీరా
కుపథులబంధించు వేణుగోపాలహరీ॥

టీ. అపరిమితా నందసుఖా = పరిమితిలేని బ్రహ్మానందసుఖముగలవాఁడా, సుపవిత్ర = మిక్కిలి పరిశుద్ధమైన, సుఖంబులు = సౌఖ్యములను, ఒసఁగు=ఇచ్చునట్టి, శుభచారిత్రా = సద్వర్తనముగలవాఁడా, కపటమనుష్యశరీరా = కపటమైన మానవశరీరము నొందినవాఁడా, కుపథుల-బంధించు ... కుపథుల = దుర్మార్గులను, బంధించు = అరికట్టువాఁడా.

క॥ పురుషోత్తమ కరుణారస
భరితాంతఃకరణ పరమపావననామా।
పరమామ్నాయనిశాంతా
గురువిమలానంద వేణుగోపాలహరీ॥ 89

టీ. పురుషోత్తమ = పురుషులలో నుత్తముఁడ, కరుణారస = దయారసముచే, భరిత = నిండింపఁబడిన, అంతఃకరణ =

హృదయము గలవాఁడా, పరమపావన = పరమపవిత్రమైన, నామా=పేరునుగలవాఁడ, పరమ = ఉత్తమమైన, ఆమ్నాయనిశాంతా=వేదములయందు నివసించువాఁడ, గురవిమలానంద = అధికమై నిర్మలమైన సుఖము ననుభవించువాఁడా.

క॥ నవనీత విలిప్తాంగా
నవపల్లవమృదుపదాబ్జ నతజనపక్షా।
దివిజౌఘ రక్షదీక్షా
కువలయపరిరక్ష వేణుగోపాలహరీ॥ 90

టీ. నవనీతవిలిప్త=వెన్నచేఁ బూయంబడిన, అంగ=యవయవములుంగలవాఁడా, నవపల్లవ=నూతనమైనచిగుళ్లవలెనొప్పుచున్న, పదాబ్జ=పాదకమలములు గలవాఁడా, నతజనపక్షా = ఆశ్రయించినవారిని రక్షించువాఁడా, దివిజౌఘ .. దివిజ = దేవతలయొక్క, ఓఘ=సమూహమును, రక్షదీక్షా ... రక్ష=రక్షించుటకు, దీక్షా=నియమముంగలవాఁడా, కువలయ=లోకమును, పరిరక్ష=పరిపాలించువాఁడా.

క॥ భువి భక్తసంప్రమోదిత
ప్రవిమలగుణరూపభావ భాస్కరతేజా।
నవనీతకబళహస్తా
కువలయదళనీల వేణుగోపాలహరీ॥ 91

టీ. భువి=లోకమందలి, భక్త=ఆశ్రితులను, సంప్రమోదిత = సంతోషపెట్టబడిన, ప్రవిమలగుణరూపభావ ... ప్రవిమల=మిక్కిలి పరిశుద్ధమైన, గుణ = సుగుణములను, రూప = ఆకారమున్ను, భావ=హృదయముం గలవాఁడా, భాస్కరతేజా= సూర్యునివలె ప్రకాశించువాఁడా, నవనీతకబళ=వెన్నముద్దను,



హస్తా = హస్తమునం దొప్పుచున్నవాఁడా, కువలయదళనీల= నల్లకలువ రేకులవలె నీలవర్ణముం గలవాఁడా.

క॥ సురతరువుపగిదిఁ గోర్కులఁ
బరువడిదయసేయుమయ్య భావజజనకా।
అరుణారవిందలోచన
గురుకరుణాభరణ వేణుగోపాలహరీ॥ 92

టీ. సురతరువుపగిదిన్=కల్పవృక్షమువలె, కోర్కులన్= ఇష్టములను, పరువడిన్=వేగముగా, దయసేయుము = దయతో నొసంగుము, భావజజనకా = మన్మథునిం గన్నవాఁడా, అరుణారవిందలోచన=ఎఱ్ఱతామర పూరేకులవలెనున్న కన్నులుం గలవాఁడా, గురు=గొప్పదగు, కరుణా=దయయే, ఆభరణ=భూషణముగాఁ గలవాఁడా.

క॥ సురసంఘ సమారాధిత
కరివరదా ప్రోవుమయ్య కామితఫలదా।
పరమార్థతత్త్వరూపా
కురుకులవనదహన వేణుగోపాలహరీ॥ 93

టీ. సురసంఘ = దేవసమూహముచే, సమారాధిత = ఎక్కువగా పూజింపఁబడినవాఁడా, కరివరదా = గజేంద్రుని రక్షించినవాఁడా, కామితఫలదా=కోర్కెల నిచ్చువాఁడా, పరమార్థ = మోక్షముయొక్క, తత్త్వ = చిదచిదీశ్వరులయొక్క, రూప=రూపముగా నున్నవాఁడా, కురుకుల=కౌరవులను, వన = అడవికి, దహన=అగ్నివైనవాఁడా.

క॥ వందనములు సేయుదు సుర
వందిత నీపాదముల కవారితభక్తిన్।

చందనలిప్తాంగా ముచి
కుందార్చితచరణ వేణుగోపాలహరీ॥ 94

టీ. సురవందిత=దేవతలచేఁ ద్రొక్కంబడినవాఁడా, చందనలిప్తాంగా = శ్రీగంధముచేఁ బూయంబడిన మేనుంగలవాఁడా, ముచికుందార్చితచరణ=ముచికుందుఁడను భక్తునిచేఁ బూజింపఁబడిన పాదములుంగలవాఁడా, నీపాదములకుఁ = నీయొక్క పాదారవిందములకు, అవారితభక్తిఁ ... అవారిత = భంగములేని, భక్తిఁ = ప్రేమచేత, వందనములుసేయుదుఁ = నమస్కారమును చేసెదను.

క॥ శతకోటిమదనసుందర
సతతమునిన్నరయు మనము సంతసయుతమై।
వితతమహాతేజంబై
కౌతుకక నిన్నొందు వేణుగోపాలహరీ॥ 95

టీ. శతకోటి మదనసుందర ... శతకోటిమదన = నూరుకోటుల మన్మథులకుఁ గలయంతటి, సుందర = చక్కఁదనముం గలవాఁడా, సంతసయుతమై = సంతోషముతోఁగూడినదై, సతతము = నిరంతరము, నిన్నరయు మనము = నీ ధ్యానము చేయుచుండు మనసు, వితత = విస్తారమైన, మహాతేజంబై = మిక్కిలి ప్రకాశముఁగలదై, కౌతుకక = లొంగిపోకుండ, నిన్నొందుఁ = నీయందే చేరును.

క॥ అధరమణినిహితమురళీ
మధురసుధాకలిత గీత మంజులనాదా।
మధుసూదననామా వర
కుధరోద్ధరణేడ్య వేణుగోపాలహరీ॥ 96



టీ. అధరమణి = కెంపువలెనెఱ్ఱనైన పెదవులయందు, నిహిత = నిలుపంబడిన, మురళీ = పిల్లనఁగ్రోవియొక్క, మధురసుధాకలితగిత = తియ్యని యమృతముతోఁ గూడినగానముయొక్క, మంజులనాదా, మంజుల = స్వచ్ఛమయిన, నాదా = శబ్దముం గలవాఁడా, మధుసూదననామా = మధుఁడనురాక్షసునిహింసించితివను పేరుంగలవాఁడా, వర = యోగ్యమైన, కుధర = కొండను, ఉద్ధరణ = ఎత్తుటచే, ఈడ్య = పొగడంబడువాఁడా.

క॥ అజరుద్రార్చితరూపా
విజయార్చితచరణకమల విశ్వాంతస్థా।
సుజనావన శోభితగుణ
కుజనవనీదహన వేణుగోపాలహరీ॥ 97

టీ. అజరుద్రార్చితపాదా ... అజ = బ్రహ్మచే, రుద్ర = రుద్రునిచే, అర్చిత = పూజింపఁబడిన, రూప = ఆకారము గలవాఁడా,, విజయ = అర్జునిచేత, అర్చితచరణకమల = పూజింపఁబడిన పాదకమలములుం గలవాఁడా, విశ్వాంతస్థా = ప్రపంచమున నిండియున్నవాఁడా, సుజనావన = యోగ్యులను రక్షించువాఁడా, శోభితగుణ = ప్రకాశించుచున్న గుణములం గలవాఁడా, కుజనవనీ = దుర్జనులను నడవికి, దహన = అగ్నివంటివాఁడా.

క॥ మదరిపుగజ పంచాస్యా
విదితంబుగ సురలుమునులు వినుతించిన నీ।
పదనీరజయుగ్మంబును
గుదురుగ మదినెంతు వేణుగోపాలహరీ॥ 98

టీ. మదరిపుగజ = మదించిన శత్రువులనుగజములను, పంచాస్యా = సింగమువలె ధ్వంసముం సేయువాఁడా, విదితంబుగన్ =ప్రఖ్యాతముగా, సురలు= దేవతలు, మునులు = మహర్షులు, వినుతించిన = స్తోత్రముం జేసిన, నీపదనీరజ = నీయొక్క పాదకమలముల, యుగ్మంబును = జంటను, కుదురుగన్ = నెమ్మదిగా, మదినెంతున్ = మనమునందలచెదను.

క॥ గాయత్రీముఖమంత్ర
ధ్యేయా పరిశుద్ధతత్వ ధీమహితా నే।
బాయక నిను గొలుతు సుదృ
గ్భ్రూయుత మదినెపుడు వేణుగోపాలహరీ॥ 99

గాయత్రీముఖమంత్ర=గాయత్రియను మంత్రము మొదలుగాఁగలమంత్రములచే, ధ్యేయా = ధ్యానముసేయబడువాఁడా, పరిశుద్ధతత్వ = పరిశుద్ధతత్వమగు నీశ్వరుఁడా, ధీ = ప్రజ్ఞచే, మహితా = ఒప్పుచున్నవాఁడా, సుదృగ్భ్రూయుత = అందమైన కన్నులు, కనుబొమలుగలవాడా, నినున్ = నిన్ను, నేన్= నేను పాయక =విడువక, కొలుతున్ = సేవింతును.

క॥ తామరజల బిందువువలెఁ
దామనముల్ దోఁచు పరమధాముని నిన్నున్।
నేమాఱును దలతును నే
కోమలగుణధామ వేణుగోపాలహరీ॥ 100

టీ. తామరజలబిందువువలెన్ = తామరాకునందలి నీటిబొట్టువలె, మనములన్=జనుల మనస్సులందు, తోఁచు=కనంబడు, నిన్ను=నిన్నును, నేమాఱును=పలుమారును, కోమలగుణ = సుందరమైన గుణములకు, ధామ = స్థానమైనవాఁడా, నేన్= నేను, తలతున్ =ధ్యానముసేయుదును.



క॥ ప్రళయపయోధిజలంబుల
తళుకలరెడు మత్స్యమూర్తిధావళ్యము నా।
తలపుననిలిపి సుఖంబుగ
గొలుతును నే దేవ వేణుగోపాలహరీ॥ 101

టీ. ప్రళయ=లోకముల నాశముసేయునప్పటి, పయోధిజలంబులన్ = సముద్రముల నీటియందు, మత్స్యమూర్తి = మత్స్యరూపమునొందిన నీయొక్క, ధావళ్యమున్ = తెల్లందనమును, నాతలపుననిలిపి=నామనస్సుననుంచి, సుఖంబుగ=ఆనందముగ, దేవ=ప్రభుఁడ, నే=ఏను, కొలుతు=సేవింతును.

క॥ వరశంఖచక్రధర మం
ధరగిరి చరమాంగమందు ధరియించిన యో।
పరమపురుషాధినాథా
గురుకూర్మా ప్రోవు వేణుగోపాలహరీ ॥ 102

టీ. వర = యోగ్యమైన, శంఖచక్రధర = శంఖమును చక్రమును ధరించినవాఁడా, మంధరగిరిన్ = మంధరమను పర్వతమును, చరమాంగమందు = వీపునందు, ధరియించిన = మోసిన, ఓ పరమపురుషా = పురుషులలో నుత్తముఁడా, అధినాథా = ప్రభుఁడ, గురుకూర్మా = గొప్ప తాబేలుగా నవతరించినవాఁడా, ప్రోవు=రక్షించుము.

క॥ ప్రబలుండగుఁ గనకాక్షుని
సుబలమునంగూల్చినట్టి సూకరరూపా।

విబుధులు మెచ్చఁగ వారల
కుబలంబై యొప్పు వేణుగోపాలహరీ ॥ 103

టీ. ప్రబలుండగు = మిక్కిలి బలవంతుఁడైన, కనకాక్షునిన్ = హిరణ్యాక్షుఁడను రాక్షసుని, సుబలమునన్ = మంచిశక్తితో, కూల్చినట్టి = చంపిన, సూకరరూపా = ఆదివరాహముగా నవతరించినవాఁడా, విబుధులు = దేవతలు, మెచ్చఁగన్ = కొనియాడుచుండగా, వారలకు = ఆదేవతలకు, బలంబై యొప్పు = సహాయ్యమై యొప్పువాఁడా.

క॥ సురరిపుని గనకకశిపునిఁ
బరువడి వక్షంబుఁజీల్చి వైచిన ధీరా!
నరసింహరూప నిను మది
గురిచెదరక జూతు వేణుగోపాలహరీ ॥ 104

టీ. సురరిపుని = దేవతలకు శత్రువైన, కనకకశిపునిన్ = హిరణ్యకశిపుఁడను రాక్షసుని, పరువడిన్ = త్వరతో, వక్షంబుఁజీల్చిన = ఱొమ్మును బగులన్ జీల్చిన, ధీరా = ధైర్యముఁగలవాఁడా, నరసింహరూప = నరసింహావతారమును ధరించిన దేవా, నినున్ = నిన్ను, మదిన్ = నామనసున. గురిచెదరక = లక్ష్యము తప్పిపోకుండా, చూతున్ = కనుఁగొందును.

క॥ శ్రీపతివై త్రైవిక్రమ
రూపంబున బలిని నణగ ద్రొక్కిన ప్రభుఁడా!
భూపతివై శ్రీవామన
గోపాకృతిగనిన వేణుగోపాలహరీ ॥ 105



టీ॥ శ్రీపతివై = లక్ష్మీదేవికిఁ భర్తవై, త్రైవిక్రమ = లోకములన్నిటిని వ్యాపించిన, రూపంబున = ఆకృతితో, బలిన్ = బలిచక్రవర్తిని, అణఁగఁ ద్రొక్కిన = పాతాళమున కదిమిన, ప్రభుఁడా=ప్రభువైనవాఁడా, భూపతివై= భూదేవికి భర్తవై, శ్రీ వామన = లక్ష్మీసహితమైనవామన రూపమును, గోపాకృతికిన్ = గోపాల కృష్ణరూపముగాను, కనిన=ధరించిన వాఁడా.

క॥ అసమబలపరశురామా
కుసుమంబులురాల్చుకరణి కుపతులశిరముల్ ।
కసిదీర నఱికివైచిన
కుసుమాయుధజనక వేణుగోపాలహరీ ॥ 106

టీ. కుపతుల శిరముల్ = పాపాత్ములయిన వారల శిరస్సులను, కుసుమంబులు రాల్చుకరణి = పుష్పములు రాల్చెడు విధముగా, కసిదీరన్ = కోపము తీరునట్లుగా, నఱికివైచిన = ఖండించివేసిన, కుసుమాయధజనక = పుష్పములు బాణములుగాగలిగిన మన్మథునికిం దండ్రివై, అసమబల = అపారబలముం గలిగిన, పరశురామా = గండ్రగొడ్డలియను నాయుధమును ధరించిన రాముఁడవైన వాఁడా.

క॥ రాముఁడవై రాక్షసకుల
భీముఁడవై రావణాదిభీకరరిపులన్ ।
ధీమహిమ వెలయఁజంపిన
కోమలగుణధామ వేణుగోపాలహరీ ॥ 107

టీ. రాముఁడవై = దశరథరాముఁడవుగా జన్మించి, రాక్షసకుల = రాక్షసజాతికి, భీముఁడవై = రుద్రునివలె నేర్పడి,

భీకర = లోకమునకు భయమును గల్పించిన, రావణాది రిపుల్ = రావణుఁడు మొదలగు శత్రువులను, ధీమహిమ = బుద్ధియొక్క గొప్పతనము, వెలయన్ = ప్రకాశమగునట్లు, చంపిన = చంపివైచిన, కోమలగుణ = మృదువగు గుణములకు, ధామ = నివాసస్థానమైనవాఁడా.

క॥ బలరామా దుర్జయరిపు
కులభీమ ప్రలంబదనుజ కుంజరసింహా।
కలిదోషహరణ వరయదు
కులసింధుసుధాంశ వేణుగోపాలహరీ॥ 108

టీ॥ దుర్జయ = జయింపసాధ్యపడని, రిపుకుల = శత్రుసమూహములకు, భీమ = భయంకరుఁడ, ప్రలంబదనుజకుంజర = ప్రలంబుఁడనే రాక్షసోత్తమునకు సింహా, సింహమువై నాశముచేసినవాఁడా, కలి = కలియుగముయొక్క, దోష = లోపమును, హరణ = నివర్తిచేయువాఁడా, వర = శ్రేష్ఠమైన, యదుకులసింధు = యాదవకులమను సముద్రమువలె విశాలమైన కుటుంబమునకు, సుధాంశ = చంద్రునివలె సంతోషపెట్టునట్టివాఁడా.

క॥ సురమునిజనవినుత శుభా
కర సుగుణ సమస్తలోకకారణ యింద్రా।
వరజ శ్రీకృష్ణ నిను నే
గురుమతితోఁ గొలతు వేణుగోపాలహరీ॥ 109

టీ, సురమునిజనవినుత ... సుర = దేవతలచేతను మునిజన=ఋషిసమూహముచేతను, వినుత = బొగుడఁబడినవాఁడ, శుభాకర = శుభగుణములకు నివాసమైనవాఁడ, సుగుణ =



ఉత్తమగుణములుగలవాఁడ, సమస్తలోకకారణ = ఎల్లలోకములను గలిగించుటకు నిమిత్తమైనవాఁడ, ఇంద్రావరజ = ఇంద్రునకుం దమ్ముండవై జన్మించినవాఁడ, శ్రీకృష్ణ = సంపత్కరమగు కృష్ణుడనే నామముగల విష్ణుదేవుండా, నినున్ = నిన్ను, నేన్=నేను, గురుమతితోన్=గొప్ప బుద్ధితో, కొలుతున్= భక్తితో సేవింతును.

క॥ కలిదోషవిపినదహనా
మలినీకరదుష్టదనుజమండల దమునా।
కలికిశరీర పవిత్రా
కులవర్ధన మహిత వేణుగోపాలహరీ॥ 110

టీ॥ కలిదోషవిపిన = కలియుగమునం గల్గుదోషములను వనములకు, దహనా = అగ్నివలె నొప్పుచున్నవాఁడా, మలినీకర = లోకమును జెఱచునట్టి, దుష్టదనుజమండల = అయోగ్యులగు రాక్షస సమూహమును, దమునా = కాల్చువాఁడా, కలికిశరీర = కలికిరూపమును ధరించువాఁడా, పవిత్రా = పరిశుద్ధుఁడ, కులవర్ధన = నిను నమ్మినవారి వంశములను వృద్ధిబొందించువాఁడా, మహిత = పూజ్యులచే కొనియాఁడఁదగినవాఁడా.

క॥ బాలురు తమగురువులకను
కూలంబుగనొప్పి చదువుకొన నేర్పరులై।
తూలింతురు దుర్గుణముల
కూలంకషముగను వేణుగోపాలహరీ॥ 111

టీ. బాలురు = చిన్నవాండ్లు, తమగురువులకున్ = తమకు చదువు చెప్పుచుండెడు ఉపాధ్యాయులకు, అనుకూలంబుగన్ = ఇష్టమునకు సరిపోవునట్లు, ఒప్పి = వర్తించి, చదువుకొనన్ = విద్యను గ్రహించిరేని, నేర్పరులై = తెలివిగలవారలై, దుర్గుణములన్ = చెడ్డగుణములను, కూలంకషముగన్ = తుదముట్ట, తూలింతురు = తొలగింతురు.

క॥ అణకువగల ప్రియశిష్యుల
గుణములఁగని విద్యలెల్ల గురువులు సంతో ।
షణమునఁ గఱపుదురు వెసన్
గురురత్నాభరణ వేణుగోపాలహరీ ॥ 112

టీ. అణకువగల = గురువులకు లోఁబడియుండునట్టి, ప్రియశిష్యుల = దయకుఁ బాత్రులయిన విద్యార్థులయొక్క, గుణములఁగని = మంచి గుణములనుజూచి, గురువులు = ఉపాధ్యాయులు, సంతోషణమునన్ = సంతసములచే, విద్యలెల్లన్ = చెప్పఁదగిన చదువులన్నియు, వెసన్ = శీఘ్రమున, కఱపుదురు = నేర్పుదురు, గురు = గొప్పవియగు, రత్నాభరణ = రత్నములచే నొప్పుచున్న భూషణములుఁ గలవాఁడా.

క॥ మందారపుష్పనవమక
రందమునున్ గ్రోలునట్టి భ్రమరములవలెన్ ।
డెందంబుల సద్విద్యల
కొందఱు గ్రహియింత్రు వేణుగోపాలహరీ ॥ 113

టీ. మందారపుష్ప = కల్పవృక్షమందలి పువ్వులలోని. మృదుమకరందమునున్ = మంచి తేనెను, గ్రోలునట్టి = పానము సేయు, భ్రమరములవలెన్ = తుమ్మెదలవలె, సద్విద్యలన్ = మంచి చదువులను, కొందఱు = కొందఱుమాత్రము, డెందంబులన్ = మనస్సులచేతను, గ్రహియింత్రు = నేర్చెదరు.



క॥ అవివేకులనన నేలా
ప్రవిమలమగువిద్యవెంపుఁబడయక నెపుడున్ ।
సువిచారపరులకరులై
కువిషయములనెంత్రు వేణుగోపాలహరీ ॥ 114

టీ. అవివేకులన్ = తెలివిలేనివారలనుగూర్చి, అనన్ = నిందించుట, ఏలా = ఎందుకు, ప్రవిమలమగు = నిర్మలమైన, విద్యవెంపు = విద్యయొక్క విశేషమును, పడయక = పొందనేఱక, ఎపుడున్ = ఏసమయమందునను, సువిచారపరులకున్ = మంచియోచన కలవారలకు, అరులై = శత్రువులై, కువిషయములన్ = చెడువిషయములనే, ఎంత్రు = యోచించుదురు.

క॥ సజ్జనసాంగత్యంబులు
యొజ్జలకొప్పిదముగాక యొరులకగునె యే ।
పజ్జన్ జూడఁగ వృషభక
కుజ్జయబిరుదాంక వేణుగోపాలహరీ ॥ 115

టీ॥ సజ్జనసాంగత్యంబులు = యోగ్యుల సహవాసములు, ఒజ్జలకున్ = గురువులకు, ఒప్పిదముగాక, సమ్మతమగునుగాని, ఏపజ్జన్ జూడగన్ = ఎటుజూచినను, ఒరులకున్ = అటుకాని వారికి, అగునే = సరిపడునా, వృషభ = ఆఁబోతుయెద్దుల రూపులగు రక్కసులయొక్క, కకుత్ = వీపులమీఁది చెండులను పడగొట్టి (లేక) బగల్చి, జయ = గెలుపునుగొన్నవాడవను, బిరుదాంక = బిరుదును ధరించినవాఁడా.

క॥ పాలును నీరునుఁ గలసిన
మేలుగ విడదీయుబుద్ధి మెళుకువ భువిలో ।
లాలితమగు హంసల కను
కూలంబై యమరు వేణుగోపాలహరీ ॥ 116

టీ. పాలును నీరును = పాలలోకలియు నట్టినీరును, కలసినన్ = కలసినయెడల, మేలుగన్ = తేటగ, విడదీయు = వేఱుపరచునట్టి, బుద్ధిమెళుకువ = సూక్ష్మబుద్ధియొక్క నేర్పరితనము, భువిలోన్ = భూమిపై, హంసలకున్ = హంసలనే పక్షులకు, అనుకూలంబై = సాధ్యమై, లాలితమగున్ = గౌరవింపఁదగి, అమరున్ = ఒప్పును.

క॥ ప్రతిదినము పాఠంబుల
నతిరయమునఁ జదువఁజదువ నతిసూక్ష్మముగా ।
మతిమంతులగుచు ధరలోఁ
గొతుకకఁ బొగడొంద్రు వేణుగోపాలహరీ ॥ 117

టీ. ప్రతిదినమును = దినదినమున, పాఠంబులన్ = పాఠ్యపుస్తకములను, అతిరయమునన్ = మిక్కిలి వేగముతోడ, చదువచదువన్ = పదేపదే పఠించుచుండఁ, మతిమంతులగుచున్ = మంచిబుద్ధితో కూడుకొన్నవారలై, ధరలోన్ = భూమిలోపల, కొతుకక = సంకోచములేక, పొగడొంద్రు = లోకులచేఁ బొగుడంబడుదురు.

క॥ చిన్నతనంబున విద్యల
మన్ననతోఁ జదువవలయు మఱిమఱివేడ్కన్ ।
తిన్నదనంబున నొజ్జల
కున్నతులన్ జేసి వేణుగోపాలహరీ ॥ 118



టీ. చిన్నతనమునన్ = బాల్యముననె, మఱిమఱివేడ్కన్ = ఎక్కువ అపేక్షతోకూడిన సంతోషముతో, ఒజ్జలకున్ = గురువులకు, తిన్నదనంబునన్ = అడకువతో, నతులన్ జేసి = నమస్కారములిడి, విద్యలన్ = చదువులను, మన్ననతోన్ = ఆదరణతో, చదువవలయున్ = అభ్యాసము చేయవలయును.

క॥ సకలప్రాణులయందును
నకలంకదయన్ మెలంగి యవహితమతివై ।
సుకరంబుగ నుండుము భువిఁ
కుకవులవలెగాక వేణుగోపాలహరీ ॥ 119

టీ. సకలప్రాణుల యందును ... సకల = సమస్తమైన, జీవసమూహము లన్నిటియందును, అకలంకదయన్ = నిర్దోషమైనదయతో, మెలంగి = వర్తించి, అవహితమతివై = రక్షించు స్వభావసంపన్నుఁడవై, కుకవులవలెగాక = వెఱ్ఱికవిత్వముఁజేయువారివలెగాక, సుకరంబుగన్ = సౌఖ్యముగ, భువిన్ = భూమిపై, నుండుము = శాశ్వతుఁడవై వర్ధిల్లుము.

క॥ అనవసరపు సంభాషణ
విననెంతయుఁ జేరవలదు విద్యారంభం ।
బున బుద్ధికి నిలకడతల
కొనిఁ జదువంగవలయు వేణుగోపాలహరీ ॥ 120

టీ. విద్యారంభంబున = చదువుచుండుకాలమున, అనవసరపు సంభాషణ = అక్కఱలేనిమాటలను, వినన్ = వినుటకు, ఎంతయున్ = ఏమాత్రమును, చేరవలదు = సమీపించగూడదు, బుద్ధికిన్ = మతికి, నిలకడన్ = నెమ్మదిని, తలకొని = పూని, చదువఁగవలయున్ = చదువవలయును.

క॥ పరులకుఁ దగుహితవులు కని
కరమున భోధించు మిగుల కఠినోక్తులచే।
బిరుసుతనంబుగఁ జెప్పకుఁ
గురుసదయాపాంగ వేణుగోపాలహరీ॥ 121

టీ. పరులకున్ = ఇతరులకు, తగుహితవులు = తగిన అనుకూలవాక్యములు, కనికరమునన్ = దయతో, బోధించుము = శ్రద్ధతో వినుపించుము, మిగుల కఠినోక్తులచే = మిక్కుటమైన పరుషవాక్యములచే, బిరుసుతనంబుగన్ = మిక్కిలి కఠినతరంబుగ, చెప్పకుము = వచింపకుము, గురుసదయా = మిక్కిలి దయతోఁగూడిన, అపాంగ = కడఁగంటి చూపులుఁ గలవాడా.

క॥ కష్టసుఖంబులు భువి సం
సృష్టములై యుండు గానఁ జిత్తములందున్ ।
దృష్టాదృష్టంబులకై
క్రుష్టముడుఁగవలయు వేణుగోపాలహరీ॥ 122

టీ. కష్టసుఖంబులు = కష్టములు సుఖములు, భువిన్ = లోకమున, సంసృష్టములై యుండున్ = కలసియుండును, కానన్ = కాబట్టి, చిత్తములందున్ = మనస్సులయందు, దృష్టాదృష్టంబులకై = ఇహలోక పరలోక లాభములకై, క్రుష్టమున్ = విచారపడుటను గూర్చి, ఉడుగవలయున్ = మానవలయును.

క॥ కమ్మనిపలుకుల నెదిరికి
నెమ్మదిఁ జెడకుండ ప్రభులనియతికిఁ దగు మా।
నమ్మునలఁ బలికినఁ గోర్కులు
గ్రుమ్మరిలుంగాదె వేణుగోపాలహరీ॥ 123



టీ. కమ్మనిపలుకులన్ = ఇంపగుమాటలచే, ఎదిరికిన్ = వినువారలకును, ప్రభువులకున్ = అధికారులకును, నెమ్మది చెడకుండన్ = శాంతమునకు భంగముకలుగకుండునట్లుగ, తగుమానమ్మునలన్ = తగినమాత్రముగ, పలికినన్ = సంభాషించుచుండిన యెడల, కోర్కులు = మనోభీష్టములు, గ్రుమ్మరిలుంగాదె = ఒడగూడును గదా.

క॥ ఇచ్చకు దగుఫలములు వే
నచ్చుపడున్ బుడమియందు నతివినయముతో।
మెచ్చఁదగు బత్తి మదిలో
గ్రుచ్చించిన వెనుక వేణుగోపాలహరీ॥ 124

టీ. పుడమియందున్ = భూమిపై, అతివినయముతోన్ = మిక్కిలి యడకువతో, మెచ్చదగుబత్తి = కొనియాడఁదగిన వినయము, మదిలోన్ = మనస్సునందు, గ్రుచ్చించిన వెనుకన్ = కలిగినమీదట, ఇచ్చకున్ = ఇష్టమునకు, తగుఫలములు = తగినలాభములు, వేనచ్చుపడున్ = శీఘ్రమునలభించును.

క॥ ఆరయ నితరస్త్రీలను
గోరని సత్పురుషవరుఁడు గోవిదుఁ డతనిన్।
జేరవు పాపఫలంబుల్
ఘోరాఘవినాశ వేణుగోపాలహరీ॥ 125

టీ. ఇతరస్త్రీలను = ఇతరులభార్యలను, కోరని = అపేక్షించని, సత్పురుషవరుఁడు = సత్పురుషశ్రేష్ఠుఁడు, ఆరయన్ = విచారించఁగ, కోవిదుఁడు = వివేకముగలవాఁడు, ఘోర = ఉగ్రమైన, అఘ = పాపములను, వినాశ = పోఁగొట్టువాఁడ, అతనిన్ =

వానికి, పాపఫలంబులు = పాపమువలని కష్టములు, చేరవు = అంటవుగదా.

క॥ పరపురుషసుఖంబును భువి
వరయువతీరత్న మెపుడు వలవదు మదిలో।
దరచుగఁ దనపతిఁ జిత్తము
గురుమతితోఁ గొలుచు వేణుగోపాలహరీ॥ 126

టీ. వరయువతీరత్నము = యోగ్యురాలగు నారీరత్నము భువిన్ = లోకమున, పరపురుషసుఖంబును = ఇతరపురుషుల వలనిసౌఖ్యములను, మదిలోన్ = మనస్సుననైనను, ఎపుడున్ = ఏసమయముననను, కోరదు = ఆశపడదు, తఱుచుగన్ = ముఖ్యముగ, గురుమతితోన్ = గొప్పబుద్ధితో, తనపతిచిత్తమున్ = తనభర్తయొక్కమనస్సుననుసరించి, కొలుచున్ = ఉపచారము సేయుచుండను.

క॥ రాజాజ్ఞ మీఱకుండుట
నైజముగానుంట మేలు నరులకు నెపుడున్।
రాజానుమతులు దశది
క్పూజితులయ్యెదరు వేణుగోపాలహరీ॥ 127

టీ. నరులకున్ = మానవులకు, ఎపుడున్ = ఎల్లప్పుడు, రాజాజ్ఞమీఱకుండుట = ప్రభువుల యుత్తరవుల నతిక్రమించకుండుట, నైజముగానుంట = స్వాభావికముగా నుంచుకొనుట, మేలు = మంచిది, రాజానుమతులు = భూమండలాధిపతులనను సరించి ప్రవర్తించువారు, దశదిక్ = అన్నిచోట్లయందును, పూజితులయ్యెదరు = శ్లాఘింపఁబడినవారౌదురు.



క॥ తమతమకర్మఫలమ్ముల్
తమతమకే కల్గునంచు ధర్మాచరణుల్।
తమకమ్మున ధర్మంబులఁ
గోమరొప్పఁ జరింత్రు వేణుగోపాలహరీ॥ 128

టీ. తమతమ కర్మఫలంబులు = తాముతాము చేయునట్టి కార్యముల ఫలములు, తమతమకే = ఆయాకర్మలచేయువారికే, కల్గున్ = తటస్థించును, అంచున్ = అనిచెప్పుచు, ధర్మాచరణుల్ = పుణ్యములుచేయువారు, తమకమ్మునన్ = మిక్కిలి సంతోషాతిశయముతోఁగూడినయాశతో, ధర్మంబులన్ = దానధర్మాదిపుణ్యకార్యములయందు, కొమరొప్పగన్ = వెనుతియ్యని సంతోషముతో, చరింత్రు = వర్తించెదరు.

క॥ కలిదోషభంగచంగా
కలిత దర రథాంగ పాదకల్పితగంగా।
సులలితగరుడ తురంగా
కులపావనఁ బ్రోవు వేణుగోపాలహరీ॥ 129

టీ. కలిదోషభంగచంగా = కలికాలమువలనఁ గలుగు దోషమును హరించుటయందు సమర్థుఁడా, కలితదరరథాంగ ... కలిత = చేతులయందు ధరింపఁబడిన, దర = శంఖమును, రథాంగ = చక్రమునుగలవాఁడ, పాదకల్పితగంగా ... పాద = పాదముల వలన, కల్పిత = పుట్టింపఁబడిన, గంగా = గంగాదేవినిగలవాడా, సులలిత = అందమైన, గరుఁడతురంగా = గరుత్మంతుని వాహనముగాఁగలవాఁడా, కులపావన = వంశమును పరిశుద్ధముసేయునట్టివాఁడ, ప్రోవుము = రక్షించుము.

క॥ జయరుక్మిణీ మనోహర
జయకరుణాపాంగ వారిజాతాక్షపున।
ర్భయహేతుభవ నివారక
కుయోషిదనుజహరణ వేణుగోపాలహరీ॥ 130

టీ. రుక్మిణీమనోహర = శ్రీరుక్మిణీదేవియొక్క మనస్సు నాకర్షించినవాఁడ, కరుణాపాంగ = దయతోఁగూడిన కడకంటి చూపునుంగలవాఁడ, వారిజాతాక్ష = తామరపూరేకులవలె సుందరమైన కన్నులుగలవాఁడ, పునః = మరల, భయహేతు = సంసారభయమునకు నిమిత్తమగు, భవనివారణ=జన్మపరంపర నునివర్తిచేయువాఁడ, కుయోషిత్ = కపటపు స్త్రీవేషము ధరించివచ్చిన పూతనయను రాక్షసియొక్క, అసు = ప్రాణములను, హరణ = పోగొట్టినవాఁడ, జయ = నీకు శుభమగుంగాక.

క॥ మంగళ గుణరత్నోజ్జ్వల
మంగళకరనామరూప మంజులభూషా।
మంగళకృతచరితా జయ
మంగళ మిదే మునివర్యమానసనిలయా॥ 131

టీ. మంగళ = శుభకరమైన, గుణరత్న=సుగుణములను రత్నములచే, ఉజ్జ్వల = ప్రకాశించువాఁడ, మంగళకర=శుభములను జేయునట్టి, నామరూప = నామములను రూపములను గలవాఁడా, మంజుల = మనోహరమైన, భూష = ఆభరణములను ధరించినవాఁడా, మంగళకృతచరితా = శుభకరముగా జేయఁబడిన శాశ్వత విజయముల నొసంగువాఁడ, మునివర్య = మునిశ్రేష్ఠుల, మానసనిలయా = మనములయందు నివసించియుండువాఁడ, ఇదె = ఇదియు, జయమంగళము = శుభము శుభము.



క॥ భువి దివి నవగ్రహంబులు
దివిజులు గంగాదిసురనదీనదచయముల్।
ధ్రువమై వెలసెడు దాకను
ప్రవిమల మీ కృతియు నుండు భవ్యామృతమై॥ 132

టీ. భువిన్ = భూమి యందు, గంగాది=గంగ మొదలగు సుర = దేవసంబంధముగల, నదీ = తూర్పుగాఁ బ్రవహించునట్టియు, నద = పశ్చిమముగా బారునట్టి నదులయొక్క, చయముల్ = సమూహములును, దివిన్ = ఆకాశమున, నవగ్రహంబులు = సూర్యుఁడు మొదలగుగాఁగల తొమ్మిది గ్రహంబులును, దివిజులు = దేవతలును, ధ్రువమై వెలసెడుదాకన్ = శాశ్వతముగా నుండువరకును, ప్రవిమలము = మిక్కిలి పవిత్రమైనదిగ, ఈకృతియున్ = ఈ కావ్యము, ఉండున్=వర్తించును.

క॥ ఇది వినఁ జదివిన వ్రాసిన
ముదముగ ధర్మార్థకామ మోక్షంబులు స।
ద్విదితంబుగఁ జేకూరును బద
పడిమానవుల కెపుఁడు భద్రంబులగున్॥ 133

టీ. మానవులకు = మనుజులకు, ఎపుఁడు = ఏవేళ, ఇది = ఈశతకము, విన = వినినను, చదివిన = పఠించినను, వ్రాసిన = కోరికతో వ్రాసినను, ముదముగ = సంతోషముగను, ధర్మార్థకామ మోక్షంబులు ... ధర్మ = ధర్మముగ వర్తించుట యందును, అర్థ = సమస్తసంపదలు గలిఁగియుండుటయందును, కామ = సాధ్యపడనివై ఉత్తమమగు అపేక్షలను పొందుట యందును, మోక్ష = మృత్యువులేని జ్ఞానమును వహింపచేసికొనుట యనునాలుగువిధములగు పురుషప్రయోజనములను,

సద్విలంబుగన్ ... సత్ = శ్రేష్ఠముగను, విదితంబుగన్ ప్రసిద్ధముగను చేకూరును = కైవసమగును.

చ॥ పటుతర వేదశాస్త్రచయపారఁగు నత్రి
కులాబ్ధిజాతు హృ ద్ఘటితరమాధినా
థపదకంజయుగున్ గవిలోక మాన్యునిన్ ।
బటుమతి వెల్లపూడికులభాసితరామ
యమంత్రిపుత్రు వేం కటరమణాఖ్యధీ
యుతుని గావుత శ్రీపతి స ద్దయామతిన్ ॥ 134

టీ. పటుతర = మిక్కిలి దృఢముగ, వేదశాస్త్రచయపారగున్ = వేదములను శాస్త్రములను దుదముట్టఁ జదివినవానిని, అత్రికులాబ్ధిజాతున్ = ఆత్రేయ గోత్రమునంబుట్టినవానిని; హృద్ఘటిత = మనస్సుననిలుపంబడిన, రమాధినాథ = లక్ష్మీపతియొక్క, పదకంజయుగున్ = పాదములను కమలముల యొక్కజతనుగలవానిని, కవిలోక = కవులయొక్కసమూహమున, మాన్యునిన్ = పూజ్యుఁడైనట్టి వానిని, పటుమతిన్ = దృఢమైన బుద్ధిగలవానిని, వెల్లపూడికులభాసిత = వెల్లపూడి వంశమున ప్రకాశించిన, రామయమంత్రిపుత్రున్ = రామయ యను మంత్రికొమరుని, ధీయుతున్=ప్రజ్ఞావంతుఁడైనవానిని, వెంకటరమణాఖ్యున్ = వెంకటరమణమంత్రియను పేరుఁగల వానిని, శ్రీపతి =లక్ష్మీపతియైన విష్ణుదేవుఁడు, సద్దయామతిన్= దయాపూర్ణమైన మనస్సుతో, కావుతన్ = రక్షించుగాత.

శ్రీ శ్రీ శ్రీ.

END OF
TITLE